స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## ఫీజు బకాయిలపై ఓరుగల్లు గళం

- వేలాది మంది విద్యార్థులతో కవిత భారీ ర్యాలీ.. కలెక్టరేట్ ఎదుట బైఠాయింపు
- రూ.13 వేల కోట్లకు పైగా బకాయిలు వెంటనే విడుదల చేయాలి..
- కాలేజీలు మూతపడుతున్నాయి: కల్వకుంట్ల కవిత

2

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 111 | మంగళవారం, సెప్టెంబర్ 8, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 111 | TUESDAY, SEPTEMBER 8, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |





# అసెంబ్లీ వద్ద రణరంగం

- సమావేశాల ప్రారంభానికి ముందు ఉద్రిక్తత
- హామీల అమలుపై బీఆరఎస్ నేతల నిరసన
- నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి నేతలు
- నినాదాలు, ప్లకార్డులతో మూకుమ్మడి నిరసన
- పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదం, తోపులాట
- అసెంబ్లీ మెయిన్ గేటు వద్ద హరీశ్‌రావును అరెస్ట్
- మరింతగా నెలకొన్న ఉద్రిక్త వాతావరణం
- పోలీసులతో వాగ్వాదంలో కేటీఆర్ కు గాయాలు
- ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడ్డ బీఆర్ఎస్
- పోలీసుల తీరుపై తీవ్ర స్థాయిలో కేటీఆర్ ఆగ్రహం
- తోపులాటలో గాయపడ్డ మహిళా ఎమ్మెల్యేలు
- రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు

హైదరాబాద్, సెప్టెంబర్ 7 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందు అసెంబ్లీ ముందు ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన, హామీల అమలుపై నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి రావడం అసలు ఘర్షణకు కారణం అయింది. నినాదాలు, ప్లకార్డులతో వచ్చిన బీఆరఎస్ సభ్యులను పోలీసులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. ఈ క్రమంలో బీఆరఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీలోకి నల్ల టీషర్టులతో వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో హరీశ్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలీసుల తీరుకు నిరసనగా హరీశ్‌రావు బ్లాక్ టీషర్ట్ విప్పి బనియన్‌తో అసెంబ్లీలోకి వెళ్లేందుకు ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్ సహా పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఇదే విధంగా టీషర్టులు విప్పి నిరసన తెలిపారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. అసెంబ్లీ




మెయిన్ గేటు వద్ద హరీశ్‌రావును అరెస్ట్ చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలోనే నల్ల టీషర్ట్ ధరించి అసెంబ్లీకి రావడంపై పోలీసులు అభ్యంతరం చెప్పడాన్ని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాహుల్ గాంధీ టీషర్ట్ ధరించి పార్లమెంట్‌కు వెళ్తే తప్పు లేనప్పుడు.. తాము నల్ల టీషర్టులు వేసుకుని నిరసన తెలపడం ఎందుకు తప్పని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం తమ నిరసనను అడ్డుకుంటోందని బీఆరఎస్ నేతలు ఆరోపించారు. ఇక.. బీఆరఎస్ ఎమ్మెల్యే కేటీఆర్.. పోలీసుల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పోలీసులు డ్యూటీ చేయండి, కానీ అతి చేయకండి అంటూ వ్యాఖ్యలు చేశారు. 2 ఏళ్లలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని.. వార్నింగ్ ఇచ్చారు. పోలీసులతో వాగ్వాదంలో తనకు అయిన గాయాలను.. మీడియాకు కేటీఆర్ చూపించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. మరో వైపు.. అసెంబ్లీ మెయిన్ గేటు వద్ద చోటుచేసుకున్న పరిణామాలపై బీఆరఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మా రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు తమతో అమానుషంగా ప్రవర్తించారని ఆరోపించారు. తన చీర పట్టుకుని లాగేశారని.. బూటు కాళ్లతో తొక్కారని ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల కూడా పోలీసులు తీరును మార్చుకోవాలని ఆమె మండిపడ్డారు. మరోవైపు మాజీ మంత్రి, బీఆరఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి మిగతా 2లో..

## సీతక్క భావోద్వేగం..
# స్పీకర్ కంటతడి

- బిఆర్ఎస్ సభ్యుల దుర్భాలాషపై అసెంబ్లీలో చర్చ
- స్పీకర్‌ను దూషిస్తే సహించేది లేదు
- తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి..
- కేసీఆర్ క్షమాపణ చెప్పాలని అసెంబ్లీలో మంత్రి సీతక్క డిమాండ్





హైదరాబాద్, సెప్టెంబర్ 7 (వార్తా వేదిక సూర్య):

శాసనసభ స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు, మరో సభ్యుడు నవీన్ చేసినట్లు పేర్కొన్న అనుచిత వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను దుర్భాషలాడటం సభ్య సమాజం తలదించుకునే విషయమని అన్నారు. తాతా మధును బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడంతో పాటు శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని, కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీతక్క భావోద్వేగానికి గురై కంటతడి పెట్టడంతో సభలో కొద్దిసేపు నిశ్శబ్దం, గంభీర వాతావరణం నెలకొంది. స్పీకర్ తల్లిని ఉద్దేశించి అవమానకరంగా మాట్లాడటం అత్యంత బాధాకరమని సీతక్క అన్నారు. “మనల్ని కన్న తల్లి ఏం నేరం చేసింది? స్పీకర్‌గా తన కుమారుడు ఉన్నాడన్నదే ఆమె చేసిన నేరమా?” అంటూ ఆమె ప్రశ్నించారు. అట్టడుగు వర్గాలకు చెందిన వ్యక్తులు అత్యున్నత రాజ్యాంగ పదవుల్లో ఉంటే కొందరు సహించలేకపోతున్నారని విమర్శించారు. స్పీకర్‌ను ఉద్దేశించి తాతా మధు, నవీన్ మాట్లాడిన మాటలను తాను విన్నానని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సీతక్క కోరారు. అవసరమైతే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సభలో సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉండగా, బయట సాధారణ రాజకీయ సభల్లో మాట్లాడినట్లుగా అసెంబ్లీలోనూ వ్యవహరించడం సరికాదన్నారు.

### ‘అది మీ ఫామ్‌హౌస్ రాజకీయం’

ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమవుతున్నారని సీతక్క విమర్శించారు. బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశాలు కూడా ఫామ్‌హౌస్‌లోనే నిర్వహించుకోవడం ‘ఫామ్‌హౌస్ రాజకీయం’కు నిదర్శనమని వ్యాఖ్యానించారు. చట్టాలు రూపొందించే పవిత్రమైన వేదిక అసెంబ్లీ అని, ప్రజా సమస్యలపై చర్చించేందుకు సభకు రాకుండా బయట నిరసనలు, రాజకీయ రాద్ధాంతం చేయడం వల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. సభ ప్రారంభమైన వెంటనే బీజేపీ నిరసనలకు దిగడం, సమస్యలపై మిగతా 2లో..




## ఇది శాసనసభ కాదు..
# కౌరవసభ..

- సీఎం రేవంత్ సారీ చెప్పాలి
- రేవంత్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్
- టీషర్టులతో మీరు పార్లమెంట్?కు వెళ్తారు
- మేము టీషర్టులతో అసెంబ్లీకి రాకూడదా?
- పోలీసుల అభ్యంతరంపై హరీశ్‌రావు
- ఇది ముమ్మాటికీ దుశ్శాసన సభ..
- మహిళా నేతల జుట్టు పట్టుకుని ఈడ్చేస్తారా?
- శాంతియుతంగా నిరసనపై ఉక్కుపాదమా!
- ఈ దాడి వెనుక రేవంత్ రెడ్డి కుట్ర ఉంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 7 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన హరీశ్‌రావు, ప్రస్తుత శాసనసభ ప్రజాస్వామ్యబద్ధంగా నడవడం లేదని, అది కౌరవ సభను తలపిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ చరిత్రలోనే ఈరోజు అత్యంత నల్లని రోజుగా మిగిలిపోతుందని, ప్రజా సమస్యలను లేవనెత్తుతున్న ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పోలీసులను దుర్మార్గంగా ప్రయోగిస్తోందని తీవ్ర ఆగ్రహం మిగతా 2లో..

## తల్లిని అవమానిస్తే.. కొడుకు రక్తం మరగదా?

- స్పీకర్‌ను దూషించిన ఎమ్మెల్సీని బర్తరఫ్ చేయాల్సిందే
- కేసీఆర్ క్షమాపణ చెప్పాల్సిందే
- దళితులకే కాదు.. తెలంగాణ సమాజానికే అవమానం
- బీఆర్ఎస్ పార్టీ పుట్టుకతోనే దళితులకు వ్యతిరేకం
- అసెంబ్లీలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు



హైదరాబాద్, సెప్టెంబరు 7 (వార్త వేదిక సూర్య):

“కన్నతల్లిని అవమానకరంగా మాట్లాడితే.. ఏ కొడుకుకైనా రక్తం మరగదా? స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మనసు గాయపడేలా బీఆర్ఎస్ వ్యవహరించింది. ఇది వ్యక్తిగా గడ్డం ప్రసాద్ కుమార్‌కు కలిగిన అవమానం కాదు. మాతోపాటు సభకు, యావత్ తెలంగాణ సమాజానికి జరిగిన అవమానంగా భావిస్తున్నాం” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. స్పీకర్ పదవి అనేది ఒక అత్యున్నత స్థానమని, మిగతా 2లో..

## తాతా మధును బర్తరఫ్ చేయాలి

- స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు
- కేసీఆర్ క్షమాపణ చెప్పాలి: ఏలేటి

హైదరాబాద్, సెప్టెంబర్ 7 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్టుగా భావిస్తున్న వ్యాఖ్యలు శాసనసభ వేదికగా తీవ్ర దుమారాన్ని రాజేశాయి. సభలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన స్థానంలో ఉన్న స్పీకర్‌పై తాతా మధు వాడిన భాషను తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ ఎమ్మెల్యేల తరఫున స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ తక్షణమే దీనిపై సభకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తాతా మధు కావాలని మాట్లాడారా లేక ఎవరైనా మాట్లాడించారా అని ప్రశ్నించిన ఏలేటి.. ప్రజాస్వామ్య మిగతా 2లో..

## రాష్ట్రంలో ‘సర్’ గడువు పొడిగింపు

- క్లైయిమ్‌లు, అభ్యంతరాలకు అక్టోబరు 7 వరకు అవకాశం
- నవంబరు 5 వరకు నోటీసులు, విచారణ.. 9న తుది జాబితా
- సవరించిన షెడ్యూల్ విడుదలచేసిన ఎన్నికల సంఘం

హైదరాబాద్, సెప్టెంబరు 7 (వార్త వేదిక సూర్య):



తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) గడువును పొడిగిస్తూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణతో పాటు వాటిపై నోటీసుల జారీ, విచారణ, పరిష్కారం, తుది ఓటర్ల జాబితా ప్రచురణకు సంబంధించిన గడువు తేదీలను సవరించింది. ఈ మేరకు తెలంగాణ ప్రధాన ఎన్నికల మిగతా 2లో..

## నిషేధిత భూములు, 22ఏపై
# సభలో రగడ

- ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభలో బీజేపీ నినాదాలు
- 22ఏ అంశంపై చర్చకు పూర్తిగా సిద్ధంగా ఉన్నాం
- సభ సజావుగా సాగేందుకు సహకరించాలి
- 22ఏ జాబితాపై మంత్రి శ్రీధర్ బాబు వివరణ
- వచ్చే బోనాల నాటికి ఇందిరమ్మ ఇళ్లు పూర్తి
- అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 7 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన వెంటనే నిషేధిత భూములు 22ఏ జాబితా వ్యవహారంపై సభలో రగడ మొదలైంది. 22A నిషేధిత భూముల నిబంధన కింద ప్రైవేట్ భూముల నమోదుపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ ఎమ్మెల్యేలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభలో నినాదాలు చేశారు. ఈ వివాదంపై తక్షణమే విచారణ కమిటీని వేయాలని బీజేపీ సభ్యులు ప్రభుత్వాన్ని పట్టుబట్టారు. ఈ ఆందోళనపై శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పందించారు. 22A అంశంపై సభలో స్వల్పకాలిక చర్చ చేపట్టేందుకు తమ ప్రభుత్వం సంపూర్ణ సిద్ధంగా ఉందన్నారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఈ అంశానికి తొలి ప్రాధాన్యత ఇస్తామని, నిబంధనలకు అనుగుణంగా చర్చపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం సభను అడ్డుకోవడం సరికాదని, సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని బీజేపీ ఎమ్మెల్యేలకు ఆయన విజ్ఞప్తి చేశారు. అయితే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబు సర్దిచెప్పినప్పటికీ బీజేపీ ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గకుండా పోడియం వద్ద కాసేపు నినాదాలు చేశారు. విచారణకు నిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రకటన మిగతా 2లో..

## రాష్ట్రంలో 'సర్' గడువు పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

అధికారి కార్యాలయం సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. గత షెడ్యూల్ ప్రకారం క్లెయిమ్‌లు, అభ్యంతరాల దాఖలుకు ఆగస్టు 17 నుంచి సెప్టెంబరు 16 వరకు అవకాశం ఉండగా.. ప్రస్తుతం సవరించిన షెడ్యూల్‌లో ఈ గడువును అక్టోబరు 7 వరకు పొడిగించారు. దీంతో ఓటర్ల జాబితాలో తమ పేరు, చిరునామా, ఇతర వివరాలకు సంబంధించి మార్పులు, అభ్యంతరాలు ఉన్నవారికి మరింత సమయాన్ని వినియోగించుకునే అవకాశం లభించింది. క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై నోటీసుల జారీ, విచారణ, పరిష్కార ప్రక్రియకు సంబంధించిన గడువును కూడా ఎన్నికల సంఘం పెంచింది. గత షెడ్యూల్ ప్రకారం అక్టోబరు 15 వరకు ఉన్న ఈ గడువును.. సవరించిన షెడ్యూల్‌లో నవంబరు 5 వరకు పొడిగించారు. దీంతో 'సర్'లో వచ్చిన అభ్యంతరాలను సంబంధిత ఎన్నికల అధికారులు పరిశీలించి, అవసరమైన విచారణ అనంతరం నిర్ణయం తీసుకునేందుకు అదనపు సమయం అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రక్రియలు పూర్తయిన అనంతరం నవంబరు 9న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు ఈసీ పేర్కొంది.

## ఫీజు బకాయిలపై ఓరుగల్లు గళం

హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో హన్మకొండలో సోమవారం చేపట్టిన ఫీజు పోరు యాత్ర ఉద్రిక్తతకు దారి తీసింది. వేలాది మంది విద్యార్థులతో కలిసి అంబేడ్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు సుమారు మూడు కిలోమీటర్లు పాదయాత్రగా వెళ్లిన కవిత.. విద్యార్థులను కలెక్టరేట్‌లోకి అనుమతించకపోవడంతో ప్రధాన గేటు వద్ద నడిరోడ్డుపై బైఠాయించారు. దాదాపు అరగంటపాటు ఆందోళన అనంతరం అధికారులు కవితతో పాటు విద్యార్థులను లోపలికి అనుమతించారు. అనంతరం హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌ను కలిసి విద్యార్థులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా విద్యార్థులు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

**రూ.13 వేల కోట్లకు పైగా బకాయిలు**

ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ప్రభుత్వం రూ.13వేల కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉందని కవిత తెలిపారు. ప్రభుత్వం కాలపరిమితి నిర్దేశించుకుని ఆ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మూడేళ్లుగా బకాయిలు చెల్లించకపోవడంతో చిన్న ప్రైవేట్ కళాశాలలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. పేద విద్యార్థులకు అందాల్సిన ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో వారి చదువులకు ఆటంకం ఏర్పడుతోందని అన్నారు. వృత్తి విద్యా కోర్సులు, డిగ్రీలు పూర్తి చేసినప్పటికీ కళాశాలలకు ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులకు ధ్రువపత్రాలు ఇవ్వడం లేదని, దీంతో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లించే స్థోమత లేక పేద కుటుంబాలు తమ పిల్లలను, ముఖ్యంగా ఆడపిల్లలను చదువుకు దూరం చేసే పరిస్థితి రావడం బాధాకరమన్నారు. విద్యార్థుల జీవితాలను అస్తవ్యస్తం చేసే హక్కు ప్రభుత్వానికి ఎక్కడిదని ప్రశ్నించారు.

**'నెలనెలా చెల్లిస్తామని మాట తప్పారు'**

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై గతంలో శాసనమండలిలో తాను ప్రశ్నించినప్పుడు నెల నెలా బకాయిలు చెల్లిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని కవిత గుర్తుచేశారు. ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్య విషయంలోనూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై కవిత ఆందోళన వ్యక్తం చేశారు. విద్యావ్యవస్థను దెబ్బతీసే నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు.

**కలెక్టర్ సానుకూల స్పందన**

ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులకు కళాశాలల యాజమాన్యాలు ధ్రువపత్రాలు ఇవ్వడం లేదని కవిత కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యపై ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి ముగ్గురు, నలుగురు విద్యార్థులు వస్తున్నారని కలెక్టర్ చా హత్ బాజ్‌పాయ్ తెలిపారు. ఆయా కళాశాల ల యాజమాన్యాలతో మాట్లాడి విద్యార్థులకు ధ్రువపత్రాలు ఇప్పించే ప్రయత్నం చేస్తున్నా మని చెప్పారు. ఏళ్ల తరబడి ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమా న్యాలు కూడా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నాయని కవిత పేర్కొన్నారు. ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారా నికి కృషి చేయాలని కోరగా.. వినతిపత్రాన్ని ఉన్నతాధికారులకు పంపి సమస్య పరిష్కారా నికి ప్రయత్నిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

**'ప్రజల అజెండాతో కొత్త పార్టీ'**

హన్మకొండ జిల్లా తరాలపల్లిలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను కవిత ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు మంచి చేయాలనే సంకల్పంతో కొత్త పార్టీతో ప్రజల ముందుకు వచ్చామని తెలిపారు.

# అసెంబ్లీ వద్ద రణరంగం

(మొదటి పేజీ తరువాయి)



అసెంబ్లీ మెయిన్ గేటు వద్ద అస్వస్థతకు గురై కిందపడిపోయారు. కొద్దిసేపు ఆయన స్పృహ కోల్పోయినట్లు బీఆరఎస్ నేతలు తెలిపారు. దీంతో అక్కడ ఉన్న పార్టీ నేతలు, కార్యకర్తల్లో ఆందోళన నెలకొంది. ఆయన తన కాలికి అయిన గాయాన్ని కూడా మీడియాకు చూపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో ఇచ్చిన హామీల అమలు తీరును ప్రశ్నించేందుకు నల్ల దుస్తులతో అసెంబ్లీకి వచ్చినట్లు బీఆరఎస్ సభ్యులు తెలిపారు. ఇటీవల రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైన 22ఏ భూముల అంశాన్ని కూడా సభలో ప్రధానంగా ప్రస్తావించేందుకు ఆ పార్టీ సిద్ధమైంది. మరోవైపు అసెంబ్లీ వద్దకు వచ్చిన బీఆరఎస్ మహిళా ఎమ్మెల్యేలతో పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది అనుచితంగా ప్రవర్తించారని హరీష్ రావు ఆరోపించారు. సునీతా లక్ష్మారెడ్డి చీర లాగి దారుణంగా ప్రవర్తించారని అన్నారు. మంత్రిగా సేవలు అందించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని సైతం జుట్టు పట్టి లాగడం మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలుపుతుందని ఎద్దేవా చేశారు. అక్కా చెల్లెమ్మలతో ఇంత దుర్మార్గంగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిచ్చినట్లు హరీష్ రావు తెలిపారు. మేం సభలో లేని సమయంలో ప్రధాన ప్రతిపక్షం లేకుండా వివాదాస్పద 22 ఏ నిషేధిత భూముల అంశంపై చర్చ జరపడం సరికాదన్నారు. తాము చేసేది తప్పు కాదంటే, ఎలాంటి అవినీతి, అక్రమాలు జరగలేదని భావిస్తే బీఆరఎస్ సభ్యులు సభకు వచ్చినప్పుడు చర్చ జరగపాలని హరీష్‌రావు ప్రభుత్వానికి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తామన్న భయంతో మేం లేని సమయం చూసి సభలో చర్చిస్తున్నారు. ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే కనుక మేం సభకు వచ్చినప్పుడు కీలకమైన నిషేధిత భూముల అంశంపై చర్చ జరగాలని ప్రభుత్వానికి హరీష్ రావు సూచించారు. పోలీసుల తోపులాటలో బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతికి, నుదిటికి గాయాలైనట్లు తెలుస్తోంది. మాజీ మంత్రు లు హరీష్ రావు, జగదీశ్ రెడ్డి కిందపడిపోయారు. తమను పోలీసులు అడ్డుకోవడంతో అసెంబ్లీ గేటు వద్ద హరీష్ రావు తన చొక్కా విప్పేశారు. నల్ల టీషర్టుతో లోపలికి అనుమతించకపోవడంతో హరీష్ రావు బనియన్‌తో నిరసన తెలుపగా, ఆయనతో పాటు వేముల ప్రశాంత్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్ సహా పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేసి తెలంగాణ భవన్‌కు తరలించారు. అసెంబ్లీలోకి వెళ్లకుండా పోలీసులు తమపై అమానుషంగా ప్రవ ర్తించారని పార్టీ నేతలు ఆరోపించారు. మరోవైపు, మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు అత్యంత దుర్మార్గంగా ప్రవర్తించారని బీఆరఎస్ నేతలు మండి పడ్డారు. అసెంబ్లీకి వెళ్తున్న సమయంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి చీరను పోలీసులు లాగడంతో ఆమె కన్నీళ్లు పెట్టుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అలాగే మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డిని జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లడం మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న గౌరవం ఇదేనా అని పోలీసుల తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా అసెంబ్లీ గేటు వద్ద పోలీసుల అక్రమ అరెస్టులు, దాడుల ఘటనలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ నిర్ణయించింది.

# సీతక్క భావోద్వేగం.. స్పీకర్ కంటతడి

(మొదటి పేజీ తరువాయి)

చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెబుతున్నా ఆందోళన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణలో నిర్మాణాత్మక ప్రతిపక్షం కనిపించడం లేదని, బీఆర్ఎస్, బీజేపీలు రాజకీయ డ్రామాలకు పరిమితమయ్యాయని విమర్శించారు. బీఆర్ఎస్ సభ బయట, బీజేపీ సభ లోపల రాజకీయ ప్రదర్శనలు చేస్తున్నాయని ఆరోపించారు.

**'ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉందా?'**

ప్రతిపక్షాలకు ప్రజా సమస్యలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనాలని సీతక్క అన్నారు. వారికి ప్రజా సమస్యల పరిష్కారం కంటే రచ్చ, రాజకీయం, ప్రచారమే ముఖ్యమని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో నిబంధనలు పెట్టిందని, ఇప్పుడు ఆ పార్టీయే తాము పెట్టిన నియమాలను తుంగలో తొక్కుతోందని అన్నారు. రాజకీయ డ్రామాలకు స్వస్తి పలికి అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని ప్రతిపక్షాలను ఆమె ఆహ్వానించారు.

**'సంస్కారం లేని చదువులు ఎందుకు?'**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపైనా సీతక్క మండిపడ్డారు. విదేశాల్లో చదువుకున్నామని చెప్పుకునే నాయకులు సభలో, ప్రజాజీవితంలో ఎలా మాట్లాడాలో కూడా తెలుసుకోవాలని సూచించారు. "చదువుకున్నామని గొప్పలు చెప్పుకోవడం కాదు.. సంస్కారం కూడా ఉండాలి" అని వ్యాఖ్యానించారు. గతంలోనూ స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేశారని సీతక్క గుర్తుచేశారు. స్పీకర్ చైర్ పట్ల గౌరవం లేకుండా మాట్లాడటం రాజ్యాంగ వ్యవస్థలకే అవమానమని అన్నారు. బీఆర్ఎస్ నాయకత్వం తన సభ్యులకు ఎలాంటి మార్గనిర్దేశం చేస్తుందో తాజా ఘటనతో స్పష్టమవుతోందని విమర్శించారు.

**'స్పీకర్‌కు రాఖీ కట్టాను'**

స్పీకర్‌తో తనకున్న అనుబంధాన్ని ప్రస్తావిస్తూ సీతక్క భావోద్వేగానికి గురయ్యారు. "అధ్యక్షా.. మీకు రాఖీ కట్టాను. మీరు నన్ను సోదరిగా సంబోధిస్తారు. మమ్మల్ని ఆడబిడ్డల్లా మంచిగా చూసుకుంటారు. అలాంటి మీ తల్లిని అవమానకరంగా మాట్లాడటం ఎలా భరించాలి?" అంటూ కంటతడి పెట్టారు. స్పీకర్ సతీమణి మరణించినప్పుడు తాము కూడా బాధపడ్డామని గుర్తుచేశారు. లేని తల్లిని, తనను కన్నందుకు ఆ తల్లి ఏం నేరం చేసిందని ప్రశ్నించారు. ఆమె ఆత్మ ఎంత క్షోభిస్తుందో ఆలోచించాలని అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలని, తాతా మధును వెంటనే బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయాలని, శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని సీతక్క డిమాండ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి జరిగిన విషయాలన్నింటినీ వెలుగులోకి తీసుకురావాలని కోరారు.

# ఇది శాసనసభ కాదు.. కౌరవసభ..

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద బీఆరఎస్ సభ్యులు, పోలీసుల మధ్య వాగ్వాదంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. నినాదాలతో కూడిన టీషర్టులతో రావొద్దని బీఆరఎస్ సభ్యులను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల అభ్యంతరంతో మాజీ మంత్రి హరీశ్‌రావు, బీఆరఎస్ ఎమ్మెల్యేలు టీ షర్టులు విప్పేశారు. బలియన్లపై ఉన్న హరీశ్‌రావు, బీఆరఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అసెంబ్లీ ప్రధాన ద్వారం వద్ద కేటీఆర్, హరీశ్‌రావును పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో బీఆరఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. పోలీసుల తీరుపై సునీతా లక్ష్మారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. పోలీసులు తన పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్నారని ఆమె కంటతడి పెట్టుకున్నారు. పోలీసుల వైఖరిని కేటీఆర్, హరీశ్‌రావు, బీఆరఎస్ నేతలు తప్పుపట్టారు. ఈ సందర్భంగా హరీశ్?రావు మాట్లాడారు. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ టీషర్టులు వేసుకుని పార్లమెంట్‌కు వెళ్లారని, తాము అలా అసెంబ్లీకి రాకూడదా అని ప్రశ్నించారు. నల్ల టీషర్టుపై హామీలు అమలు చేయాలని మాత్రమే ఉందని తెలిపారు. నిరసన తెలిపే హక్కు తమకు ఉందన్న ఆయన, తమ ఎమ్మెల్యేలపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. బీఆరఎస్ సభ్యులు అసెంబ్లీకి రాకూడదనే ఇలాంటివి చేస్తున్నారన్నారు. బీఆరఎస్ సభ్యులు అసెంబ్లీకి వస్తే ప్రశ్నిస్తారనే అడ్డుకుంటున్నారని, ప్రధాన ప్రతిపక్షం లేకుండానే చర్చ జరపాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇదిలా ఉండగా, బీఆర్?ఎస్? నేతల ఆరోపణలపై ఖైరతాబాద్? డీసీపీ శిల్పవల్లి స్పందించారు. నల్ల టీషర్టులతో అసెంబ్లీకి రావడం నేరం కాదని పేర్కొన్నారు. నల్ల టీషర్టులపై అభ్యంతరకర పదాలున్నాయని తెలిపారు. టీషర్టులపై ఉన్న పదాల కారణంగానే అసెంబ్లీ లోపలికి అనుమతించలేదని స్పష్టం చేశారు. బీఆరఎస్ ఎమ్మెల్యేలతో పోలీసులు అసభ్యంగా ప్రవర్తించలేదన్న డీసీపీ, పోలీసుల తీరుపై బీఆరఎస్ ఆరోపణలను పరిశీలిస్తామన్నారు. స్పీకర్ సూచనల మేరకే పోలీసులు వ్యవహరించారన్న శిల్పవల్లి, అసెంబ్లీ గేటు దగ్గర జరిగిన ఘటన వీడియోలను పరిశీలిస్తామన్నారు. ఆందోళన సందర్భంగా పోలీసులు ప్రవర్తించిన తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన హరీశ్‌రావు, మహిళా ప్రజాప్రతినిధుల పట్ల అత్యంత హేయంగా ప్రవర్తించారని ఆరోపించారు. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి చీర లాగడం, సబితా ఇంద్రారెడ్డి గొంతు నొక్కడం వంటి ఘటనలు అత్యంత అమానుషమని ధ్వజమెత్తారు. మహిళా సభ్యుల పట్ల దుర్మార్గంగా వ్యవహరించిన అధికారులను సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టేది లేదని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. తోపులాటలో జగదీష్ రెడ్డిని కింద పడేసి తొక్కేందుకు యత్నించారని, కేటీఆర్, సంజయ్, యాదవరెడ్డి, రాజశేఖర రెడ్డిలకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు.ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలు వైఫల్యాలు, పింఛన్లు, మూడేళ్లుగా నిలిచిపోయిన ఫీజు రీయింబర్స్మెంట్, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల నుంచి తప్పించుకోవడానికే ఈ దాడులకు తెగబడ్డారని విమర్శించారు. ప్రభుత్వం వెయ్యి రోజుల విఫల పాలన వాస్తవాలు సభలో బట్టబయలవుతాయనే భయంతోనే తమపై పథకం ప్రకారం కుట్ర పన్ని సస్పెండ్ చేశారని ఆరోపించారు. సభలో ప్రధాన ప్రతిపక్షం బీఆరఎస్ లేకుండా చేసి, బీజేపీ -- కాంగ్రెస్ కలిసి నామమాత్రపు చర్చలతో మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయం చేస్తున్నాయని హరీశ్‌రావు ఎండగట్టారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు అసెంబ్లీకి వెళ్లిన ప్రతిపక్ష సభ్యులపై పోలీసులు అత్యంత కిరాతకంగా వ్యవహరించారని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి 1000 రోజులుగా పాలన సాగిస్తోందని, దీనిపై శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తే తమపై ఉక్కుపాదం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో నిరసన తెలిపినట్లే తాము కూడా నిరసన తెలిపేందుకు యత్నించామని, తాము ఎలాంటి అన్‌పార్లమెంటరీ, నికృష్టమైన భాష మాట్లాడలేదని స్పష్టం చేశారు. గతంలో వైఎస్సార్, కిరణ్‌కుమార్ రెడ్డి కేబినెట్లలో మంత్రులుగా, మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా పనిచేసిన అత్యంత అనుభవజ్ఞురాళ్లు, సౌమ్యులైన సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు దారుణం అంటూ కేటీఆర్ తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. "ఒకవైపు రాహుల్ గాంధీ ఢిల్లీలో 'స్మాష్ ది పాట్రియార్కీ' అంటూ మహిళా సాధికారతపై గొప్పలు చెప్తారు. కానీ ఇక్కడ రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి రాకముందే మంత్రులుగా పనిచేసిన సీనియర్ మహిళా నేతల జుట్టు పట్టుకుని, గొంతు పిసికే ప్రయత్నం చేశారు" అని నిలదీశారు. పోలీసులు సునీతా లక్ష్మారెడ్డి చీర పట్టుకుని లాగుతుంటే... కోవ లక్ష్మి అడ్డుకోకపోయి ఉంటే తీవ్ర ప్రమాదం జరిగి ఉండేదని, ఈ ఘటనతో సునీతమ్మ కంటనీరు పెట్టుకోవడం చూస్తే ఇది శాసనసభలా కాకుండా దుశ్శాసన సభలా మారిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీనియర్ నాయకురాళ్ల పట్ల జరిగిన ఈ దాడి, అనాగరిక ప్రవర్తన వెనుక స్పష్టంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర ఉందే తప్ప మరొకటి కాదని కేటీఆర్ ఆరోపించారు.

# తాతా మధును బర్తరఫ్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వ్యవస్థను అవమానించిన సదరు ఎమ్మెల్సీని పదవి నుంచి తక్షణమే బర్తరఫ్ చేయాలని పట్టుబట్టారు. ఇదే క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సభలో తీవ్రస్థాయిలో మండిపడుతూ, కేసీఆర్ క్షమాపణలు చెప్పాల్సిందేనని, మధుపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌కు జరిగిన తీవ్ర పరాభవంపై మంత్రి సీతక్క అసెంబ్లీలోనే భావోద్వేగానికి గురై కంటతడి పెట్టగా... స్పీకర్ గడ్డం ప్రసాద్ కూడా తీవ్ర మనస్తాపంతో భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకోవడం సభను కుదిపివేసింది. మరోవైపు 22–ఏ నిషిద్ధ భూముల వివాదంపై ప్రభుత్వాన్ని మహేశ్వర్ రెడ్డి నిలదీశారు. 22–ఏ భూముల్లో జరిగిన అక్రమాలపై స్వయంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డే క్షమాపణలు చెప్పాలని, అధికారుల మీద నెపం నెట్టి తప్పించుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ భూకుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని మంత్రి శ్రీధర్ బాబు సభలోనే స్పష్టమైన హామీ ఇస్తే తమ నిరసనను విరమిస్తామని స్పష్టం చేశారు. దీనిపై ప్రభుత్వం నేరుగా సమాధానం చెప్పకుండా ఇతర అంశాలతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మండిపడ్డారు. 'ధరణి'పై నిజంగానే ఫోరెన్సిక్ ఆడిట్ జరిగిందా అని నిలదీసిన ఆయన... ఒకవేళ జరిగితే ఆ ఆడిట్ నివేదికలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## తల్లిని అవమానిస్తే.. కొడుకు రక్తం మరగదా?

(మొదటి పేజీ తరువాయి)

సభాపతిని గౌరవించటం మన సంప్రదాయమని, అలాంటి స్పీకర్‌పై సభ్య సమాజం తలదించుకునేలా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు వ్యాఖ్యలు చేయటం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను సభకు జరిగిన అవమానంగా భావించి సోమవారం అసెంబ్లీలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అనుచిత భాషతో దూషించటం క్షమించరాని నేరమని మండిపడ్డారు. సభాపతిని, ఆయన కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడారని, ఇది దళితులకు మాత్రమే జరిగిన అవమానం కాదని, 4 కోట్ల తెలంగాణ ప్రజలకు కలిగిన అవమానమని వ్యాఖ్యానించారు. తెలంగాణకు ఇది చీకటి రోజని అన్నారు. ''బీఆర్ఎస్ పార్టీ పుట్టుకతోనే దళితులకు వ్యతిరేకం. తెలంగాణ వస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని, దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామని, దళిత బంధు ఇస్తామని నమ్మించి.. ఓట్లు వేయించుకొని కేసీఆర్ మోసం చేశారు. నేరెళ్లలో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నందుకు దళితులను లారీలతో తొక్కించి చంపారు. ఖమ్మంలో గిరిజనులకు బేడీలు వేయించి నడిబజార్లో నడిపించారు. సీఎల్పీ నాయకుడిగా ఉన్న భట్టి విక్రమార్కను ప్రధాన ప్రతిపక్ష నేత పదవి నుంచి తొలగించారు. అందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను లోబరుచుకొని పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారు. దళితుడిని ప్రతిపక్ష నేతగా చూడలేకపోయారు'' అని గుర్తు చేశారు. ఫాంహౌజ్‌లో ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో భాష గురించి మాట్లాడారని, ఒకవేళ ఆయన సభకు వస్తే.. చట్టసభల్లో మాట్లాడే భాష, ప్రజా వేదికల్లో మాట్లాడే భాషపై చర్చ పెడదామని భావించానని తెలిపారు. భాషపై స్వీయ నియంత్రణ పెట్టుకోవాలని, సభ్యులు అనాగరికంగా మాట్లాడటాన్ని నియంత్రించాలని, విశృంఖలత్వం, అడ్డగోలుతనం, ఏం మాట్లాడినా చెల్లుతుందనే అహంకారం పోవాలని స్పష్టం చేశారు. ''నేను 20 ఏళ్ల రాజకీయ జీవితంలో రాజ్యసభ మినహా అన్ని చట్టసభలు చూశాను. జడ్పీటీసీగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా అన్ని సభల్లో ప్రాతినిధ్యం వహించాను. కానీ, ఇంత జుగుప్సాకరమైన భాష ఏ సందర్భంలోనూ, ఎవరూ మాట్లాడలేదు. స్వతంత్ర భారతదేశంలో ఎప్పుడూ ఎక్కడా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు మాట్లాడిన భాష ఎవరూ మాట్లాడిన దాఖలాలు లేవు. ఇలాంటి భాషను మాట్లాడే వారిని రాజకీయాలకతీతంగా ముక్తకంఠంతో ఖండించాలి. ఇలాంటి దుర్మార్గపు పోకడలను నియంత్రించాలి'' అని స్పష్టం చేశారు. ప్రభుత్వం సంయమనం పాటిస్తే.. దానిని చేతకానితనం అనుకుంటున్నారని, అదిరించి, బెదిరించి వ్యవస్థలను లొంగదీసుకుంటామంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుతోపాటు వారికి నాయకుడైన కేసీఆర్ కూడా ఇందుకు బాధ్యత వహించాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. సదరు ఎమ్మెల్సీతో తక్షణమే రాజీనామా చేయించాలని, కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ సభ్యుడు రాజీనామా చేయకపోతే.. మండలి చైర్‌పర్సన్ స్పందించి తాతా మధును ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. పార్టీలకతీతంగా బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులతోపాటు ఉన్న ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరారు. ముఖ్యమంత్రి అయినా, ప్రతిపక్ష నేత అయినా, శాసన సభ్యుడు అయినా... సభలో స్పీకర్‌కు అందరూ సమానమేనని, అది గుర్తెరిగి నడుచుకోవాలని హితవు పలికారు. స్పీకర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్చ జరుగుతుంటే బీజేపీ సభ్యులు అడ్డుకోవటం వారి చీకటి మిత్రులను కాపాడుకునేందుకేనని ముఖ్యమంత్రి ఆరోపించారు.

## నిషేధిత భూములు 22ఏ జాబితాపై సభలో రగడ

(మొదటి పేజీ తరువాయి)

చేసేవరకు వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేయడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. దాంతో తెలంగాణ అసెంబ్లీ 15 నిమిషాల పాటు వాయిదా వేశారు. ఆ తరువాత సభ ప్రారంభం కాగా, బీజేపీ, బీఆరఎస్ కుమ్మక్కయ్యాయని బయట వాళ్లు, లోపల వీళ్లు ఆందోళనకు దిగుతున్నారంటూ కాంగ్రెస్ సభ్యులు వ్యాఖ్యానించారు. సభలో ప్రజా సమస్యల పరిష్కారానికి, అర్థవంతమైన చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ బీఆరఎస్, బీజేపీ కుమ్మక్కై సభా సమయాన్ని వృధా చేస్తున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఎస్సీల అభివృద్ధితో పాటు ఫీజు రీయింబర్స్మెంట్, క్రీడల అభివృద్ధి వంటి కీలక అంశాలపై ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉన్నా... వాటిని వదిలేసి బురదజల్లే రాజకీయం చేయడం ప్రతిపక్షాలకు తగదని సూచించారు.రాష్ట్రంలో కీలకమైన కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లక్ష కోట్ల కుంభకోణంపై విచారణ కోరుతూ తెలంగాణ ప్రభుత్వం ఏడాది క్రితమే కేంద్రానికి లేఖ రాసినా... ఆ ఎంక్వయిరీని ఎందుకు తొక్కిపెడుతున్నారని బీజేపీ ఎమ్మెల్యేల్ని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. కాళేశ్వరం విషయంలో విచారణను ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా ఎందుకు ఆపుతున్నారో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలన్నారు. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ 22ఏపై స్వల్ప కాలిక చర్చ పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోందని, 22 ఏ అంశంపై చర్చకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బీజేపీ సభ్యులు కూర్చోవాలన్న స్పీకర్?, సభ సజావుగా సాగేందుకు సహకరించాలని ఆ పార్టీ సభ్యులను కోరారు. బీఏసీలో నిర్ణయం తీసుకుని 22ఏపై చర్చిద్దామని తెలిపారు.బీఏసీ సమావేశంలో 22 ఏ అంశాన్ని మొదటి ప్రాధాన్యతగా తీసుకుంటామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 22 ఏపై స్వల్ప కాలిక చర్చకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమని హామీ ఇచ్చారు. నియమ నిబంధనలకు అనుగుణంగా బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని బీజేపీ ఎమ్మెల్యేలకు చెప్పారు. ప్రతిపక్షాలు చర్చకు సహకరించాలని కోరారు. మంత్రి శ్రీధర్ బాబు, స్పీకర్ సర్దిచెప్పినా బీజేపీ ఎమ్మెల్యేలు వినకుండా 22ఏపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నినాదాలు చేశారు. రాజకీయాల కోసం సభను అడ్డుకోవడం సరైంది కాదని శ్రీధర్ బాబు విమర్శించారు. సభ సజావుగా సాగేందుకు సహకరించాలని బీజేపీ ఎమ్మెల్యేలను కోరారు. అయితే శ్రీధర్ బాబు విజ్ఞప్తిని బీజేపీ సభ్యులు పట్టించుకోలేదు. పదేపదే ఆయన కోరినా 22ఏ పై తక్షణమే చర్చ జరిగాలని పట్టుపట్టారు. దీంతో సభలో గందరగోళం చెలరేగింది. ఓ దశలో స్పీకర్ సభను వాయిదా వేశారు. సభ తిరిగి ప్రారంభమైన తరువాత కూడా బీజేపీ సభ్యులు తమ ఆందోళనను కొనసాగించారు. వచ్చే బోనాల పండుగ నాటికి ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేస్తామని శాసన మండలిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపునకు నియోజకవర్గాన్ని యూనిట్?గా తీసుకున్నట్లుగా వివరించారు.



## రంగారెడ్డి

# 420 హామీలపై ప్రశ్నిస్తారనే భయంతోనే ఎమ్మెల్యేలకు అడ్డంకులు

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 07(వార్త వేదిక సూర్య)**

420 హామీలపై ప్రశ్నిస్తారనే భయంతోనే ఎమ్మెల్యేలకు అడ్డుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ మండిపడ్డారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ సూచనల మేరకు తార్నాక డివిజన్ లాలాపేట అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ..ప్రజల ఓట్లతో ఎన్నికైన ఎమ్మెల్యేలను ప్రజాస్వామ్య దేవాలయంగా భావించే అసెంబ్లీకి వెళ్లకుండా అడ్డుకోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నించేందుకు అసెంబ్లీకి వెళ్తున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని మండిపడ్డారు. మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి గార్ల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును ఆమె తీవ్రంగా ఖండించారు. మహిళా ప్రజాప్రతినిధుల పట్ల కనీస గౌరవం లేకుండా వ్యవహరించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళా నాయకులకు తగిన గౌరవం, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.మల్లేష్, ఎర్ర నాగు, విజయకుమారి, శివ, గాయత్రి, గున్న తదితరులు పాల్గొన్నారు





## 22ఏ నిషేధిత భూములు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై పోరాటం చేస్తే గృహ నిర్బంధమా?

### - కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్‌ను గృహ నిర్బంధం చేసిన పోలీసులు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 ( వార్త వేదిక సూర్య ) :**

22ఏ నిషేధిత భూముల జాబితాలో అక్రమంగా చేర్చిన భూములను తొలగించాలని, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ చేపట్టిన ఆందోళన కార్యక్రమాలకు వెళ్లకుండా కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్‌ను పోలీసులు సోమవారం ఉదయం 6 గంటల సమయంలో గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపేందుకు వెళ్తున్న బీజేపీ నాయకులను పోలీసులు అడ్డుకోవడం, ముందస్తుగా గృహ నిర్బంధం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరికి నిదర్శనమని విమర్శించారు. 22ఏ నిషేధిత భూముల సమస్య, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే గృహ నిర్బంధాలతో గొంతు నొక్కాలని ప్రభుత్వం ప్రయత్నించడం సరికాదని ఆయన మండిపడ్డారు.

నిషేధిత భూముల జాబితాలో అక్రమంగా చేర్చిన భూములను తొలగించి బాధితులకు న్యాయం చేయడంతో పాటు, విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని శేఖర్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై మా పోరాటం ఆగదు.. ప్రజల కోసం ప్రశ్నిస్తూనే ఉంటాం అని ఆయన తేల్చిచెప్పారు.

## శంషాబాద్ సిద్దులగుట్ట జాతరలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### సిద్ధేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకం.. భక్తిశ్రద్ధలతో పూజలు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 ( వార్త వేదిక సూర్య ) :**



శంషాబాద్‌లోని ప్రసిద్ధ సిద్దులగుట్ట శ్రీ వెండికొండ సిద్ధేశ్వర స్వామివారి 71వ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. పవిత్ర శ్రావణ మాసం చివరి సోమవారం సందర్భంగా నిర్వహించిన జాతర వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సిద్ధేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో అభిషేకం చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి తీర్థప్రసాదాలు, ఆశీస్సులు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, శ్రావణ మాసం చివరి సోమవారం సందర్భంగా శ్రీ వెండికొండ సిద్ధేశ్వర స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయు రారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. జాతరలో భాగంగా నిర్వహించిన మహామంగళహారతి, మహా రుద్రాభిషేకం, అన్నప్రసాద వితరణ కార్యక్ర మాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు, శివభక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రముఖ యూట్యూబర్ నందన అదుపులోకి

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 ( వార్త వేదిక సూర్య ) :**



లుక్‌ఔట్ నోటీసుల నేపథ్యంలో ప్రముఖ యూట్యూబర్ నందనను శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆర్జీఐఏ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లండన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ పలువురి నుంచి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు నందన దంపతులపై ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారానికి సంబంధించి కేసు నమోదు కావడంతో పోలీసులు లుక్‌ఔట్ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. విదేశాల నుంచి తిరిగి హైదరాబాద్ చేరుకున్న నందనను విమానాశ్రయంలో గుర్తించిన ఆర్జీఐఏ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం తదుపరి విచారణ నిమిత్తం నందనను ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించే ప్రక్రియను చేపట్టారు. ఈ కేసులో నందన దంపతులపై ఉన్న ఆరోపణలు, విదేశీ ఉద్యోగాల పేరుతో డబ్బుల వసూళ్ల వ్యవహారం, లుక్‌ఔట్ నోటీసులపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. విచారణ అనంతరం కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ఫీజు బకాయిలపై బీజేపీ సమరభేరి






### - అసెంబ్లీ ముట్టడికి రాజేంద్రనగర్ నుంచి భారీ తరలింపు

### - అసెంబ్లీ గేటు వద్ద నాయకుల అరెస్ట్.. ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 ( వార్త వేదిక సూర్య ) :**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం చేపట్టిన అసెంబ్లీ ముట్టడికి రాజేంద్రనగర్ డివిజన్ నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ముట్టడిని అడ్డుకునేందుకు పోలీసులు ముందస్తు గృహ నిర్బంధాలు, ఇతర ఆంక్షలు విధించినప్పటికీ బీజేపీ శ్రేణులు వెనక్కి తగ్గలేదు. పోలీసుల ఆంక్షలను అధిగమించి అసెంబ్లీ గేటు వరకు చేరుకున్న రాజేంద్రనగర్ డివిజన్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు..?15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బకాయిల కారణంగా రాష్ట్రంలోని సుమారు 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపించారు. విద్యార్థుల హక్కుల కోసం నిర్వహించ తలపెట్టిన 'విద్యార్థి మహాధర్నా'కు ప్రభుత్వం అనుమతి నిరాకరించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్, మాజీ అధ్యక్షుడు బాబురావు, ఓబీసీ జిల్లా కార్యదర్శి హరికిషన్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బండారి బాలకృష్ణ, యువమోర్చా నాయకుడు రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సబితా ఇంద్రారెడ్డి పట్ల పోలీసుల దౌర్జన్యం దారుణం

### - ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు: బీఆర్ఎస్ నాయకుల తీవ్ర ఆగ్రహం

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 ( వార్త వేదిక సూర్య ) :**

శాసనసభ ప్రాంగణంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత అవమానకరంగా, దారుణంగా ఉందని సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, అత్తాపూర్--రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త కోలాన్ సుభాష్ రెడ్డి, పి.ధర్మారెడ్డి, కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు వెంకటేష్, హైదర్‌గూడ డివిజన్ అధ్యక్షులు నరేందర్ తీవ్రంగా మండిపడ్డారు. కోలాన్ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ.. సీనియర్ మహిళా ప్రజాప్రతినిధి అనే కనీస గౌరవం కూడా లేకుండా సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లడం పోలీసు వ్యవస్థకే మచ్చ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సంక్షేమం, మహిళా గౌరవం గురించి గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం, ఒక మహిళా ప్రజాప్రతినిధిపై ఇలాంటి అమానుష దౌర్జన్యానికి పాల్పడటం సిగ్గుచేటని, ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా కుప్పకూలిపోయాయని ఈ ఘటన నిరూపిస్తోందని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే అధికార పార్టీకి తొత్తులుగా మారి ప్రతిపక్షాలపై దాడులు, అక్రమ అరెస్టులు, దౌర్జన్యాలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమని హెచ్చరించారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులు అధికార పార్టీ ఆదేశాలకు తలొగ్గితే ప్రజలు చూస్తూ ఊరుకోరని స్పష్టం చేశారు. ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక, నియంతృత్వ పాలనను



నిశితంగా గమనిస్తున్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కి, ప్రజా ఉద్యమాలను అణచివేయాలనే కుట్రలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరు. సబితా ఇంద్రారెడ్డిపై జరిగిన దౌర్జన్యానికి, బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదు. కాంగ్రెస్ పార్టీ పతనానికి కౌంట్‌డౌన్ ఇప్పటికే ప్రారంభమైంది. అని కోలాన్ సుభాష్ రెడ్డి ఘాటుగా హెచ్చరించారు.సబితా ఇంద్రారెడ్డి పట్ల పోలీసుల దురుసు, అమానుష వ్యవహారాన్ని ఖండిస్తూ శాంతియుతంగా నిరసన తెలిపిన బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడాన్ని కూడా నాయకులు తీవ్రంగా ఖండించారు. అక్రమంగా అరెస్టు చేసిన నాయకులను వెంటనే, ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై మరింత ఉధృతంగా ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముక్రం ఖాన్, జరుద్దీన్, పోయిల జీవన్ దాస్, ఎడ్లకాడి సూర్యం, రమేష్ ముదిరాజ్, తిరుపతి రెడ్డి, యాదయ్య, సరికొండ దుర్గేష్, సింహాద్రి, సునీల్, మల్లేష్ నేత, వెంకట్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, నయీమ్ భాయ్, శివ ముదిరాజ్, రామస్వామి, రిషి, మోహన్, సుగుణ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి



### - అసెంబ్లీ ముట్టడించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 ( వార్త వేదిక సూర్య ) :**

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ఇచ్చిన పిలుపు మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన సుమారు రూ.1,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిం చేందుకు ప్రయత్నించగా ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడాన్ని నాయకులు తీవ్రంగా ఖండించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వేలాది మంది విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో కీలకమని తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల తరఫున, విద్యార్థుల తరఫున ప్రశ్నించే హక్కును ప్రభుత్వం గౌరవించాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల కోసం తమ పోరాటం కొనసాగుతుందని తోకల శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఆందోళన చేపట్టిన అనంతరం పోలీసులు తోకల శ్రీనివాస్ రెడ్డిని అరెస్ట్ చేసి సికింద్రాబాద్ గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో జి. పాండు యాదవ్, అడికే జనార్ధన్, సంతు గౌడ్, మధుసూదన్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, తలారి చిన్న, అమర్ రెడ్డి, మాగాణి శివ, పవన్ సాయి, హర్ష వర్ధన్, లంకల సాయి తదితర బీజేపీ, భారతీయ జనతా యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.






## అసెంబ్లీకి అడ్డంకులు.. ప్రజాస్వామ్యానికి సంకెళ్లు

### మాజీ కార్పొరేటర్ - కంది శైలజ

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 07(వార్త వేదిక సూర్య)**

ప్రజల సమస్యలను ప్రశ్నించే గొంతును నొక్కలేరని మాజీ కార్పొరేటర్ కంది శైలజ ఆరోపించారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ సూచనల మేరకు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కంది శైలజ మాట్లాడుతూ..ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించాలనుకుంటోందని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీల అమలు, రైతులు, యువత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నలు వస్తాయనే భయంతోనే ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలను వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ కార్పొరేటర్ కంది శైలజ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మారేడ్‌పల్లి జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంది నారాయణ, బెజ్జంకి రాజేష్,సుంకు రామచందర్, సచిన్, క్రాంతి, జగన్,మల్లేష్, ఆంజనేయులు గౌడ్ సుజాత, సుమలత, మానస,గీతా,రేణుక,ఫరీదా, భూలక్ష్మి

## ప్రజావాణిలో 420 హామీలు నెరవేర్చాలని ఎంపీడీఓకు వినతి పత్రం

### మంథని బిఆర్ఎస్ నాయకులు

**మంథని, సెప్టెంబర్ -07 (వార్త వేదిక సూర్య):**



మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ 420 హామీలు 6 గ్యారంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపు చేస్తామని తెలంగాణ ప్రజలను మోసంచేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు అయిన ఇంకా హామీలు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలలో భాగంగా సోమవారం మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి లో ఎంపీడీఓ శ్రీజ రెడ్డి కీ కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు, 6 గ్యారంటీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ నాయకులు,మండల నాయకులు, సర్పంచ్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటీసీలు, మాజీ డైరక్టర్లు , గ్రామ కమిటీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## మంథని జోనల్ లెవెల్ క్రీడా పోటీలు : ఎంఈఓ దాసరి లక్ష్మి

**మంథని, సెప్టెంబర్-07 ( వార్త వేదిక సూర్య ) :**

మంథని జోనల్ లెవెల్ క్రీడా పోటీలు సెప్టెంబర్ 8, 9, 11వ తేదీల్లో నిర్వహించబడుతాయని ఎస్ జి ఎఫ్ మంథని జోన్ అధ్యక్షులు ఎంఈఓ దాసరి లక్ష్మి సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 8 రోజున మంథని జోన్ కు సంబంధించినటువంటి ముత్తారం, రామగిరి, మందని రూరల్ తో పాటు అర్బన్ క్రీడాకారులకు, బాలికలకు అండర్ 14, అండర్ 17 విభాగాలలో కబడ్డీ , కో -కో, వాలీబాల్ విభాగాలలో పోటీలు, సెప్టెంబర్ 9 వ తేది న బాలురకు అండర్ 14, 17 విభాగాల్లో కబడ్డీ, ఖో -ఖో మరియు వాలీబాల్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని తెలిపారు. నాలుగు మండలాలకు సంబంధించినటువంటి బాల బాలికలకు అథ్లెటిక్స్ విభాగాల్లో సెప్టెంబర్ 11వ తేదీన పోటీలు నిర్వహించబడతాయని తెలియజేశారు. క్రీడల్లో పాల్గొనదలచిన విద్యార్థులు, ఉపాధ్యాయులు నాలుగు మండలాలకు సంబంధించినటువంటి ఎస్జీఎఫ్ సెక్రటరీలు, ఫోటోతో కూడిన ఎలిజిబులిటీ ఫారం తీసుకొని 9 గంటలకు మంథని ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో జోనల్ సెక్రటరీకీ సమ్మయ్య కు రిపోర్ట్ చేయలని మంథని ఏజీఎఫ్ జోనల్ లెవెల్ అధ్యక్షులు ఎంఈవో దాసరి లక్ష్మి ప్రకటనలు తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 111
మంగళవారం
08 సెప్టెంబర్ 2026

# మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల దౌర్జన్యం!

**- కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యానికి సంకెళ్లు.. పోలీసులతో ఉద్యమాల అణచివేత**

**- రామచందర్‌రావు అరెస్టుపై ఉమామహేశ్వరి తీవ్ర ఆగ్రహం**



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 ( వార్త వేదిక సూర్య ) :
విద్యార్థుల న్యాయం కోసం పోరాడుతున్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నర్సంపల్లి రామచందర్‌రావును కేవలం పది రోజుల్లోనే నాలుగోసారి అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ వైఖరికి నిదర్శనమని ఉమామహేశ్వరి తీవ్రంగా మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను అరెస్టులతో అణచివేయాలని ప్రభుత్వం చూస్తోందని ఆమె ఆరోపించారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడిని పదేపదే అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం తన అసహనాన్ని బయటపెట్టు కుంటోందని విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీ వద్ద మహిళా శాసన సభ్యుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు సిగ్గుచేటని ఉమామహేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియర్ మహిళా ఎమ్మెల్యేల గొంతు పట్టి నెట్టేయడం, చీరలు లాగడం, బూటు కాళ్లతో తొక్కుతూ హింసించడం ప్రజాస్వామ్య రాష్ట్రంలో ఊహించలేని దుర్మార్గమైన చర్యలని మండిపడ్డారు. మహిళా ప్రజాప్రతినిధులకే రక్షణ కల్పించలేని ప్రభుత్వం.. రాష్ట్రంలోని సామాన్య మహిళలకు ఏం భద్రత కల్పిస్తుంది? అని ఆమె నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలపై దాడులు, వేధింపులు పెరుగుతున్నాయని ఆరోపించిన ఆమె.. పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రస్తుత డీజీపీ బాధ్యతలు చేపట్టిన తర్వాత శాంతిభద్రతల పరిస్థితి మరింత దిగజారిందని ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యేలపై దౌర్జన్యానికి పాల్పడిన పోలీసులను వెంటనే గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వం మహిళా సమాజానికి తప్పుడు సంకేతం ఇచ్చినట్టేనని ఉమామహేశ్వరి హెచ్చరించారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ, అరెస్టులు--అణచివేతలతో ప్రజా ఉద్యమాలను నిలువరించలేరని ఆమె స్పష్టం చేశారు.

# అసెంబ్లీ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు దురదృష్టకరం



**- రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడాలి: కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

కల్వకుర్తి , సెప్టెంబర్ 07 ( వార్త వేదిక సూర్య ) :
అసెంబ్లీ స్పీకర్ వంటి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపై ఓ ఎమ్మెల్సీ బూతులు తిడుతూ, అమర్యాదకరంగా మాట్లాడటాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తీవ్రంగా ఖండించారు. స్పీకర్‌ను కించపరిచేలా అసభ్య పదజాలం ఉపయోగించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు, శాసనసభ గౌరవానికి తీవ్ర అవమానమని ఆయన పేర్కొన్నారు. రాజకీయ విభేదాలు ఉండవచ్చని, విధానాలపై విమర్శలు చేయవచ్చని, అయితే రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిని వ్యక్తిగతంగా కించపరిచేలా మాట్లాడటం ఏ విధంగానూ సమర్థనీయం కాదన్నారు. ప్రత్యేకించి దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అత్యున్నత రాజ్యాంగ పదవిలో కొనసాగుతున్న సమయంలో ఆయనను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం ఆందోళనకరమని కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. దళితులు ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత స్థాయికి ఎదిగి, అత్యున్నత పదవులు అలంకరిస్తున్నప్పటికీ వారిపై వివక్ష, చిన్నచూపు, అవమానకర వైఖరి కొనసాగడం దురదృష్టకర మన్నారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా దళితుల పట్ల ఇలాంటి మానసిక వివక్ష కొనసాగడం బాధాకరమని అన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, గౌరవాన్ని కల్పించినప్పటికీ, దళితులు ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా వారిని చిన్నచూపు చూసే మనస్తత్వం కొనసాగడం సమాజం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అంశమన్నారు. ఒక దళితుడు అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్నప్పటికీ ఇలాంటి అవమానకర వ్యాఖ్యలకు గురికావడం కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదని, దళిత సమాజం పట్ల ఉన్న వివక్షపూరిత మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధులు తమ హోదా, బాధ్యతలను గుర్తించి మాట్లాడాలని, పరస్పర గౌరవాన్ని పాటించాలని కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందన్నారు. సదరు ఎమ్మెల్సీపై శాసనసభ నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌ను కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు.

# గంగ కత్వ కాలువ ఆధునీకరణకు రూ.37.81 కోట్లు

**మంజూరు చేయించిన జగ్గారెడ్డి**

**- 37.81 కోట్ల నిధులు మంజూరు చేస్తూ సోమవారం జివో విడుదల చేసిన నీటిపారుదల శాఖ**

**- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలకు కృతజ్ఞతలు తెలిపిన జగ్గారెడ్డి**

**- 3000 ఎకరాల ఆయకట్టుకు అందనున్న సాగు నీరు**



సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 7:
సదాశివపేట మండలం సూరారం గ్రామం నుండి మొదలయ్యే నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ ఆధునీకరణకు జగ్గారెడ్డి చొరవతో ఎట్టకేలకు మోక్షం లభించింది. నిజాం కాలం లో నిర్మించిన ఈ కాలువ ఇప్పటివరకు మరమ్మత్తు కు నోచుకోలేదు. దశాబ్దాల పాటు మరమ్మత్తుల కోసం అధికారులు ప్రతిపాదనలు పంపుతున్న పనులకు మోక్షం కలుగలేదు. గంగ కత్వ ఆయకట్టు రైతులు , స్థానిక నేతల కోరిక మేరకు జగ్గారెడ్డి మూడు నెలల క్రితం నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆధునీకరణ పనుల కోసం వెంటనే కొత్త ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. కాలువ ఆధునీకరణ పనులకోసం నీటి పారుదల శాఖ అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. ఆ ప్రతిపాదనలకు ఆమోదిస్తూ రూ 37.81 కోట్లు మంజూరు కు పరిపాలన అనుమతులు జారీ చేస్తూ నీటిపారుదలశాఖ జీవో విడుదల చేసింది. గంగ కత్వ కాలువకు నిధులు మంజూరు పై జగ్గారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు నిర్మల ఆనందం వ్యక్తం చేశారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

**ఆధునీకరణ పనులు ఇలా...**

గంగ కత్వ కాలువ సదాశివపేట మండలం సూరారం గ్రామం లో ప్రారంభం అయ్యి 11 గ్రామాలను కలుపుతూ సదాశివపేట మండలం లోని మాచిరెడ్డి పల్లి గ్రామం వరకు సుమారు 15 కిలో మీటర్ల పొడవునా విస్తరించి ఉంది. గంగకత్వ కాలువ కు 33 చెరువుల నుండి ఫీడర్ చానల్స్ ఉన్నాయి. ఆధునీకరణ పనుల్లో భాగంగా కాలువకు లైనింగ్ పనులు చేపడతారు. కాలువ పైన అవసరం ఉన్న చోట కొత్త బ్రిడ్జి ల నిర్మాణం, పాత వాటికి మరమ్మత్తు పనులు చేస్తారు. దీనితో పాటు కాలువ పొడవునా తుములకు రిపేర్లు చేస్తారు. ఈ కాలువ పనులు పూర్తయితే 3000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుంది.

# ఖబర్దార్ తాత మధు

**దళితులు అంటే అంతచిన్న చూపా**

**స్పీకర్ గారికి వెంటనే క్షమాపణ చెప్పాలి**

**జిల్లా నాయకులు బస్వగాని అనిల్ గౌడ్**



జనగాం సెప్టెంబర్ 07 ( వార్త వేదిక సూర్య )
దళిత వర్గానికి చెందిన స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన వల్గర్ అనుచిత వ్యాఖ్యలనుతీవ్రంగాఖండిస్తున్నని జిల్లా కాంగ్రెస్ నాయకులు బస్వాగని అనిల్ గౌడ్ అన్నారు ఖబడ్దార్ తాత మధు దళిత స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం వెంటనే ఆపాలి అని తక్షణమే స్పీకర్‌కు, దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదని, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నమని అన్నారు.

కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌కు దళితులంటే ఇంత చిన్నచూపా అని ప్రశ్నించారు. తాత మధు వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధిష్ఠానం మౌనం వీడి, ఆయనపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా ఎమ్మెల్సీ పదవిపై అనర్హత చర్యలు పరిశీలించాలని డిమాండ్ చేసారు

నిన్న ఫామ్‌హౌస్‌లో జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో కేసీఆర్ దిశానిర్దేశం చేశారని నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీలో అదే స్క్రిప్టును అమలు చేస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారని బస్వాగని అనిల్ గౌడ్ ఎద్దేవా చేశారు.

పోలీసులపై దౌర్జన్యం చేస్తే చూస్తూ ఊరుకోవాలా కేటీఆర్, కౌశిక్ రెడ్డి, తాత మధు తదితరులు విధుల్లో ఉన్న పోలీసులతో గల్లా పట్టడం, తోసేయడం, భుజాలపై కొట్టడం వంటి ఘటనలకు పాల్పడితే ప్రభుత్వం, పోలీసు శాఖ చేతులు కట్టుకుని చూస్తూఊరుకోవాలాఅని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులమనే అహంకారంతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, చట్టం ముందు అందరూ సమానమేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా తమ భాష, ప్రవర్తన మార్చుకోవాలి. లేకపోతే ప్రజలే తగిన రాజకీయ గుణపాఠం చెబుతారు అని అన్నారు.

# ముదిరాజ్ లను బీసీ 'డీ' నుంచి బీసీ 'ఏ' లోకి మార్చాలి

**రాష్ట్రంలో ఎక్కువ జనాభా శాతం కలిగిన ముదిరాజులు**

**రేవంత్ రెడ్డి పై నమ్మకం విశ్వాసం ఉంది ముదిరాజులకు న్యాయం చేయాలి**

**ముదిరాజ్ సంఘం పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గదగూటి మహేందర్ ముదిరాజ్**

మహేశ్వరం, సెప్టెంబర్ 07 వార్త వేదిక సూర్య



సామాజికంగా, ఆర్థికంగా, విద్యా పరంగా తీవ్రంగా వెనుకబడి ఉన్న ముదిరాజ్ కులస్తులను బీసీ 'డీ' నుంచి బీసీ 'ఏ' లోకి మార్చాలని ముదిరాజ్ సంఘం పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గదగూటి మహేందర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహేశ్వరం మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ముదిరాజ్ లను బీసీ-ఏ లోకి చేర్చాలని కోరారు.

**జనాభాకు తగ్గ ప్రాతినిధ్యం లేదు:**

రాష్ట్రంలోనే మూడో అతిపెద్ద సామాజిక వర్గంగా, బీసీల్లో రెండో పెద్ద కులంగా ఉన్న ముదిరాజ్ లు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాజా కులగణన సర్వే ప్రకారం రాష్ట్ర జనాభాలో ముదిరాజ్ లు 7.4 శాతం ఉన్నారు, అంటే దాదాపు 60 లక్షల మంది వరకు ఉన్నారని, గణాంకాలు చెబుతున్నా విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యంలో తగిన వాటా దక్కడం లేదన్నారు. రాష్ట్రంలో ఉన్న 4 వేల మత్స్యకార సొసైటీల్లో 3,200 సొసైటీలు ముదిరాజ్ ల చేతుల్లోనే ఉన్నప్పటికీ, ఆర్థికంగా వారు నిలదొక్కుకోలేకపోతున్నారని తెలిపారు. పేదరికం కారణంగా ముదిరాజ్ బిడ్డలు కనీస డిగ్రీ కూడా పూర్తి చేయలేని పరిస్థితిలో ఉన్నారని, సాంకేతిక విద్య అందని ద్రాక్షగానే మిగిలిందన్నారు.

**బీసీ కమిషన్ ద్వారా సమగ్ర అధ్యయనం చేయాలి:**

ఇది ఎవరికీ వ్యతిరేకమైన డిమాండ్ కాదని, సామాజిక న్యాయం కోసం చేస్తున్న న్యాయమైన పోరాటమని స్పష్టం చేశారు. ముదిరాజ్ సమాజం యొక్క సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులపై బీసీ కమిషన్ ద్వారా సమగ్ర అధ్యయనం నిర్వహించాలని కోరారు. జనాభా, ఉద్యోగాలు, విద్య, ఆర్థిక స్థితి, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, రాజ్యాంగబద్ధమైన విధానంలో న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని, కోర్టుల్లో ఎలాంటి అడ్డంకులు రాకుండా జీవో విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లో ముదిరాజ్ కులస్తులకు ప్రాధాన్యం కల్పించి, భావితరాలకు న్యాయం చేయాలని, రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ఈ వర్గం అన్ని రంగాల్లో రాణించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గంగాపురిలో గడ్డి మందు పిచికారీ

**కౌన్సిలర్ స్రవంతి- రమేష్ బాబు**

మంథని సెప్టెంబర్- 07, (వార్త వేదిక సూర్య):



మంథని మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు గంగాపురిలో పరిసరాల్లో పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కల నివారణకు మున్సిపల్ సిబ్బందితో గడ్డి మందు పిచికారీ కార్యక్రమాన్ని 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు చేపట్టించారు. వార్డులో పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు, గడ్డి మరియు పిచ్చి మొక్కల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు కౌన్సిలర్ తెలిపారు. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ వార్డులో అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా

**వెంటనే రేవంత్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణలు చెప్పాలి**

**అసెంబ్లీ వద్ద ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల పోలీసుల తీరును ఖండించిన**

**తెలంగాణలో మహిళ ఎమ్మెల్యేలకే రక్షణ లేకపోతే సామాన్య మహిళలకు రక్షణ ఉంటుందా**

**హర్షగూడ మాజీ ఉపసర్పంచ్ రవి నాయక్**

మహేశ్వరం, సెప్టెంబర్ 06, వార్త వేదిక సూర్య
కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని హర్షగూడ మాజీ ఉపసర్పంచ్ రవి నాయక్ తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈరోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మొదటి రోజు ప్రారంభమౌతున్న సందర్భంగా మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై పోలీసుల తీరు పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే సీనియర్ నాయకురాలైన సబితా ఇంద్రారెడ్డి పైన పోలీసులు వ్యవహరించిన తీరు దారుణంగా ఉందని మహిళా ఎమ్మెల్యే పైనే పోలీసుల ప్రవర్తిస్తే ఇక రాష్ట్రంలో ఉన్న సామాన్య మహిళల పరిస్థితి ఏంటి అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఎక్కడ రక్షణ లేకుండా పోయిందని ఆయన అన్నారు. తక్షణమే రేవంత్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా ప్రజాపాలన అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులు చేసిన పనికి రాష్ట్రంలో ఉన్న సభ్య సమాజం సిగ్గు పడింది అన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వ చేసిన తీరుకు సిగ్గుపడుతున్నారని ఆయన అన్నారు. తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం సబితా ఇంద్రారెడ్డికి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయాలు నైతిక విలువలతో ఉండాలని నీచ రాజకీయాలు చేయకూడదని అని అన్నారు.



# నల్లగొండ




# నారాయణ పాఠశాల కేపీ జోన్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువులదే కీలక పాత్ర: డైరెక్టర్ రమ.**

కూకట్ పల్లి, సెప్టెంబర్ 07 (వార్త వేదిక సూర్య) :

నారాయణ పాఠశాల కేపీ జోన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేపీ జోన్ పరిధిలోని వివిధ శాఖలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డైరెక్టర్ రామ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం విశిష్టతను వివరించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతో పాటు, వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను పొందుతారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సమాజానికి ఉత్తమ పౌరులను అందించవచ్చని ఆమె అన్నారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ వారికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉప ప్రధాన నిర్వాహకులు గోపాల్ రెడ్డి, కేపీ జోన్ సహాయ ప్రధాన నిర్వాహకులు వేణుగోపాల్తో పాటు కేపీ జోన్ పరిధిలోని వివిధ శాఖల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా ఉపాధ్యాయులు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ శాఖలకు చెందిన ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని నృత్య ప్రదర్శనలతో సందడి చేశారు. తమ ప్రతిభను చాటుతూ చేసిన ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీంతో వేడుకల ప్రాంగణం ఆనందోత్సాహాలతో కళకళలాడింది. కేపీ జోన్ పరిధిలోని ఈ.వి.ఎన్. శాఖ ఉపాధ్యాయుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది. ఉపాధ్యాయులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, ఆత్మీయంగా వేడుకల్లో పాల్గొనడంతో కార్యక్రమం ఉల్లాసభరిత వాతావరణంలో ఘనంగా ముగిసింది.

# మంథని జోనల్ లెవెల్ క్రీడా పోటీలు : ఎంఈఓ దాసరి లక్ష్మి

మంథని, సెప్టెంబర్-07 ( వార్త వేదిక సూర్య ) :



మంథని జోనల్ లెవెల్ క్రీడా పోటీలు సెప్టెంబర్ 8, 9, 11వ తేదీల్లో నిర్వహించబడుతాయని ఎస్ జి ఎఫ్ మంథని జోన్ అధ్యక్షులు ఎంఈఓ దాసరి లక్ష్మి సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 8 రోజున మంథని జోన్ కు సంబంధించినటువంటి ముత్తారం, రామగిరి, మందని రూరల్ తో పాటు అర్బన్ క్రీడాకారులకు, బాలికలకు అండర్ 14, అండర్ 17 విభాగాలలో కబడ్డీ , కో -కో, వాలీబాల్ విభాగాలలో పోటీలు, సెప్టెంబర్ 9 వ తేది న బాలురకు అండర్ 14, 17 విభాగాల్లో కబడ్డీ, ఖో -ఖో మరియు వాలీబాల్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని తెలిపారు. నాలుగు మండలాలకు సంబంధించినటువంటి బాల బాలికలకు అథ్లెటిక్స్ విభాగాల్లో సెప్టెంబర్ 11వ తేదీన పోటీలు నిర్వహించబడతాయని తెలియజేశారు. క్రీడల్లో పాల్గొనదలచిన విద్యార్థులు, ఉపాధ్యాయులు నాలుగు మండలాలకు సంబంధించినటువంటి ఎస్జీఎఫ్ సెక్రటరీలు, ఫోటోతో కూడిన ఎలిజిబులిటీ ఫారం తీసుకొని 9 గంటలకు మంథని ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో జోనల్ సెక్రటరీకి సమ్మయ్య కు రిపోర్ట్ చేయలని మంథని ఏజీఎఫ్ జోనల్ లెవెల్ అధ్యక్షులు ఎంఈవో దాసరి లక్ష్మి ప్రకటనలు తెలిపారు.

# శివరాంపల్లి పిల్లర్ నంబర్ 301 వద్ద గుర్తుతెలియని మహిళ మృతదేహం

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 ( వార్త వేదిక సూర్య ) :



శివరాంపల్లి పిల్లర్ నంబర్ 301 వద్ద గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. ప్రమాదానికి గురై మహిళ మృతి చెందినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మహిళ మృతికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతురాలి ఆచూకీ, గుర్తింపును తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# నాగర్‌కర్నూల్



## ప్రజావాణి లో 7 దరఖాస్తులు స్వీకారణ : ఎంపీడీవో శ్రీజ రెడ్డి

మంథని, సెప్టెంబర్ -07 ( వార్త వేదిక సూర్య ):
మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయము లో సోమవారం ఎంపీడీవో, నోడల్ అధికారి శ్రీజా రెడ్డి, తాహసిల్దార్ ఆరిఫోద్దీన్ పర్యవేక్షణలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమములో వివిధ శాఖల అధికారులు 17 మంది పాల్గొన్నారు. శాఖల వారిగా 7 దరఖాస్తులు స్వీకరించారు. ఇందులో ఉపాధి కార్యాలయం 02, రెవెన్యూ కు 01, మున్సిపల్ 01, పంచాయతి రాజ్ కు 03 దరఖాస్తులు ప్రజల నుంచి స్వీకరించినట్లు ఎంపీడీవో శ్రీజ రెడ్డి ప్రకటనలో తెలిపారు.

## బౌద్ధనగర్ లో ఎంవైఏ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ ఆగమన్ వేడుకలు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 07 (వార్త వేదిక సూర్య)



బౌద్ధనగర్ లో ఎంవైఏ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ ఆగమన్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్, ఎస్ఐ రామ్ చందర్, రాజేష్, సుంకు రామ్ చందర్, అఖిల్ పైల్వన్, కార్తిక్ యాదవ్, బిజెపి శ్యామ్ సుందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ మాట్లాడుతూ..గణేష్ ఉత్సవాలు ప్రజల్లో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర అని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు యువత భాగస్వామ్యంతో గణేష్ ఆగమన్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు, మాజీ వార్డు మెంబర్ మంద జగన్, చింతకింది మల్లేష్, శివ, తిరుమల రవి, తిరుమల సంతోష్, దిండిగల్ శ్రీకాంత్, తౌటం సతీష్, ఆనందాస్ కరుణాకర్, మధు, శెట్టి సాయి కృష్ణ, మనోజ్, సాయి కిరణ్, ఆదిత్య, నిఖిల్, అఖిల్, అవినాష్, శ్యామల, శివకుమార్, బంటి, రోహిత్, శ్రీనాథ్, శ్రీకాంత్, కందకట్ల రోహిత్, సంతోష్, దీపక్, పులి శివకుమార్, ఆశిష్, వినీత్, ఆమంచ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా

### వెంటనే రేవంత్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణలు చెప్పాలి

### అసెంబ్లీ వద్ద ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల పోలీసుల తీరును ఖండించిన

### తెలంగాణలో మహిళ ఎమ్మెల్యేలకే రక్షణ లేకపోతే సామాన్య మహిళలకు రక్షణ ఉంటుందా

### హర్షగూడ మాజీ ఉపసర్పంచ్ రవి నాయక్

మహేశ్వరం, సెప్టెంబర్ 06, వార్త వేదిక సూర్య



కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని హర్షగూడ మాజీ ఉపసర్పంచ్ రవి నాయక్ తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈరోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మొదటి రోజు ప్రారంభమౌతున్న సందర్భంగా మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై పోలీసుల తీరు పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే సీనియర్ నాయకురాలైన సబితా ఇంద్రారెడ్డి పైన పోలీసులు వ్యవహరించిన తీరు దారుణంగా ఉందని మహిళా ఎమ్మెల్యే పైనే పోలీసుల ప్రవర్తిస్తే ఇక రాష్ట్రంలో ఉన్న సామాన్య మహిళల పరిస్థితి ఏంటి అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఎక్కడ రక్షణ లేకుండా పోయిందని ఆయన అన్నారు. తక్షణమే రేవంత్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా ప్రజాపాలన అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులు చేసిన పనికి రాష్ట్రంలో ఉన్న సభ్య సమాజం సిగ్గు పడింది అన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వ చేసిన తీరుకు సిగ్గుపడుతున్నారని ఆయన అన్నారు. తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం సబితా ఇంద్రారెడ్డికి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయాలు నైతిక విలువలతో ఉండాలని నీచ రాజకీయాలు చేయకూడదని అని అన్నారు.

# ప్రజా పాలన కాదు దోపిడి పాలన దొంగ పాలన

### -కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్య పాలనపై ఎంపీడీఓ కు వినతిపత్రం అందజేసిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ సెప్టెంబర్ 7 (వార్త వేదిక సూర్య ):-
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారు? ఎన్ని హామీలను గాలికి వదిలేశారు? అనే ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చిందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్య పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డిండి మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లి ఎంపీడీఓ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీల వర్షం కురిపించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ప్రజలకు మాత్రం ఆ హామీల అమలు కనిపించడం లేదన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలి:

మహిళలకు నెలకు ?2,500 ఇస్తామని హామీ ఇచ్చారు.. ఎంతమందికి అందించారు?,మహిళలకు ఉచిత స్కూటీలు ఇస్తామని చెప్పారు.. ఆ హామీ ఏమైంది?,యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారు.. ఎంతమేరకు అమలు చేశారు,విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, మెరుగైన విద్య అందిస్తామని చెప్పారు నేడు విద్యార్థుల పరిస్థితి ఏంటి రైతులకు ఇచ్చిన హామీల సంగతేంటి?,రైతు భరోసా, పంటల కొనుగోలు, సాగునీరు, నాణ్యమైన విద్యుత్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించింది?,కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారు.. ఎంతమందికి అందించారు?, కేసీఆర్ కిట్‌ను మరింత మెరుగుపరుస్తామని చెప్పారు.. నేడు దాని పరిస్థితి ఏంటి? ఇలా ఎన్నికల సమయంలో ఇంటికో హామీ.. చేతికో మాట చెప్పి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు హామీల అమలుపై కాలయాపన చేస్తోందని రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు.420 హామీలు ఇచ్చి.. 1000 రోజులు గడిచినా ప్రజలకు చూపించడానికి చెప్పుకోదగ్గ ఒక్క కొత్త పథకం కూడా లేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన అన్నారు.బీఆర్ఎస్ పాలనలో సంక్షేమం -- కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యం అని ఆయన అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలు, పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని రమావత్ రవీంద్ర కుమార్ గుర్తు చేశారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు.“కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రజలే ఇప్పుడు ప్రశ్నిస్తున్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఎక్కడ? 420 హామీల్లో ఎన్ని అమలు చేశారు? 1000 రోజుల్లో ప్రజలకు ఏం ఇచ్చారు?” అని ఆయన నిలదీశారు.ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావచ్చేమో కానీ, ప్రజల ప్రశ్నల నుంచి తప్పించుకోలేరని అన్నారు. హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం,ఇది కేవలం బీఆర్ఎస్ పార్టీ పోరాటం కాదని, ఎన్నికల హామీలను నమ్మి మోసపోయిన ప్రతి ఒక్క ప్రజానీకం పోరాటమని రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.420 హామీల అమలు కోసం..

రైతు, మహిళ, విద్యార్థి, యువత హక్కుల కోసం..

ప్రజల సమస్యల పరిష్కారం కోసం..కాంగ్రెస్ దగా పాలనకు చరమగీతం పాడే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ మరింత ఉధృతంగా పోరాటం చేస్తుందని రమావత్ రవీంద్ర కుమార్ హెచ్చరించారు.“హామీలు అమలు చేయాలి.. ప్రజలకు సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ దగా పాలనకు ప్రజలే బుద్ధి చెప్పాలి” అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో వి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్ కిషన్ నాయక్ డిండి మండల పార్టీ మాజీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాజీ ఎంపీపీ డిండి వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలో మాజీ ఎంపిటీసీలు వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు మహిళ నాయకురాలు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, యువకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

# కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 420 హామీలు 6 గ్యారెంటీలు అమలు చేయాలి

### కొండమల్లేపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు

దేవరకొండ సెప్టెంబర్ 7 (వార్త వేదిక సూర్య):-
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపుమేరకు ఈరోజు కొండమల్లేపల్లి లోని ఎంపీడీఓ ఆఫీస్ నందు ప్రజావాణిలో ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ కొండమల్లేపల్లి నాయకులు ఎంపీడీఓ గారికి దరఖాస్తు ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ నాయకులు తెలంగాణ రాష్ట్రంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారుగా 33 నెలలు 1000 రోజులు గడుస్తున్న ప్రజలకు అనాడు అధికారం కోసం అడ్డగోలుగా 420 హామీలు ఆరు గ్యారెంటీలు అని చెప్పి మభ్యపెట్టి గద్దెనెక్కినంక ఇచ్చిన హామీలను పక్కనపెట్టి వారి జల్సాల కోసం మంత్రులు హెలికాప్టర్లు తిరగడం కోసం ఎమ్మెల్యేలు దోచుకోవడం కోసం అన్న చందంగా మారి ఇయ్యాల ప్రజాపాలన గాలికి వదిలేసి ప్రజలకు ఇచ్చిన హామీలు రైతు బంధువు అయితే ఏమి రైతు బీమా ఎగగొట్టి కళ్యాణ లక్ష్మి సాది ముబారక్ గాలికి వదిలేసి వృద్యాప పించను కావచ్చు వికలాంగుల పింఛన్ కావచ్చు నేటి వరకు అమలు చేయకుండా గ్యాస్ 500 రాయితీ అన్నారు ఇప్పటివరకు అది అమలు కావడం లేదు ప్రజలకు సరైన సౌకర్యాలు కల్పించలేక కరెంట్ సౌకర్యం లేక సాగునీరు తాగునీరు అందించలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని ఈరోజు మా బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసెంబ్లీ వెళ్తే అసెంబ్లీ లోనికి రానివ్వకుండా అసెంబ్లీకి వస్తే వాళ్ళు అడిగే ప్రశ్నలకు చెప్పే సమాధానం లేక అసెంబ్లీ గేట్ దగ్గరనే మన నాయకులు అడ్డుకోవడం

మా మహిళ శాసనసభ సభ్యురాలు చీరలాగడము మా నాయకుడు ప్రతిపక్ష నేత హరీష్ రావు గారిని మీద చేయి చేసుకోవడం మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి మీద చేసుకోవడం మా జిల్లా నాయకులు సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి గారిని తోసేయడం ఇది హేనమైన చర్యగా భావిస్తూ చేతగాని ప్రభుత్వం వెంటనే మా నాయకులకు క్షమాపణ చెప్పాలని ప్రజలకి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు లేని పక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని నిన్న గద్దె దింపేంత వరకు ప్రజలు తరిమి తరిమి కొడతారని సందర్భంగా హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రైతు సమితి అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రామావత్ దస్రు నాయక్,తులసి రామ్,పెద్దిశెట్టి సత్యం,లింగం,అందుగుల వెంకటయ్య,మూడవత్ జగ్రు నాయక్,షేక్ ఇస్మాయిల్,కిరణ్, పాండు,రాజేష్,హబీబ్, బోడ యాదగిరి, ఇస్లావత్ గోవిందు, చింటూ, శంకర్ నాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు



## వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలం

### ప్రజావాణిలో బిఆర్ఎస్ వినతిపత్రం

గట్టుప్పల.సెప్టెంబర్ 7.వార్త వేదిక సూర్య.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని మండల బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం గట్టుప్పల్ మండల ప్రజావాణిలో మండల అభివృద్ధి అధికారి ఎంపీడీఓ హిమబిందు తహశీల్దార్ రాములు కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.మండలంలోని ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్తరేడ్డి,బిఅర్ఎస్ చిలుకురి ఆంజయ్య,వార్డు సభ్యులు భవాండ్ల శ్రీనివాస్, పున్న ఆనంద్,తీరందాసు ఆనంద్, గంజి కృష్ణయ్య,దోర్నాల అమరెందర్, శంకర్ రెడ్డి,నారని శ్రీనివాస్, పగిల్లా హనుమంతు,చేరుపల్లి నగేష్,నేలాంటి వెంకటేశం, దోర్నాల బాలక్రిష్ణ, ఎం.డి జెల్లు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బీరప్ప బోనాలు

గట్టుప్పల.సెప్టెంబర్ 7.వార్త వేదిక సూర్య:
గట్టుప్పల మండల కేంద్రం లో తెరట్టుపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బిరప్ప బోనాలు ఘనంగా నిర్వహించారు. ఒగ్గు కళాకారుల డప్పు వాయిద్యాల తో బీరప్ప స్వామికి బోనాలు తీశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న చందూరు మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం.సర్పంచ్ నామని జగన్నాథం, కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కుడె వెంకటేష్,కురుమ సంఘం అధ్యక్షులు గొరిగే సత్తయ్య,గట్టుప్పల కురుమ సంఘం అధ్యక్షుడు కుండే సత్తయ్య, మందుల శంకర్,కుండే సత్తయ్య, పెద్ద కురుమ కుండే శ్రీషేలం, బండ నరేందర్ ,బండ యాదయ్య ,చేలోజి కుండే మల్లేశ్,మలిగే ఆంజనేయులు వల్లూరి రమేష్ మలిగే మల్లేష్ కేవైసీ ఎస్ నాయకులు బండ శ్రీకాంత్ అచ్చిన రాములు గొరిగే యాదయ్య దెందే యాదయ్య బండ నాగరాజు కురుమ కుల పెద్దలు సంఘం నాయకులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను అన్ని స్థాయిలలో ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 7 (వార్తా వేదిక సూర్య )
మండల ప్రత్యేక అధికారులు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతివారం మండలంలో సమీక్షించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. ఆ నివేదిక ఆధారంగా ప్రతి శుక్రవారం సమీక్షించడం జరుగుతుందని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం. జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సోమవారం సుమారు( 88) మంది దరఖాస్తుదారులు వారి సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు, అధికారులకు విజ్ఞాపనలు అందజేశారు. ఈ దరఖాస్తులలో వ్యక్తిగత సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. అంతేకాక ఉద్యోగ, ఉపాధి, తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు కూడా ఉన్నాయి. ఫిర్యాదులను స్వీకరించిన తర్వాత జిల్లా కలెక్టర్ ఎప్పటిలాగే జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) లో భాగంగా నోటీసులు జారీ చేసిన ఓటర్లకు సంబంధించి నిర్వహిస్తున్న విచారణ పురోగతిని పెంచాలన్నారు. జారీచేసిన ప్రతి నోటీసును ఏ ఈ ఆర్ ఓ లు విచారణ నిర్వహించాలని, ఓటరు సమర్పించిన ధృవపత్రాలను పరిశీలించి విచారణ అనంతరం బిఎల్ఓ ,సూపర్వైజర్ల ద్వారా అప్లోడ్ చేయించాలని చెప్పారు. వి బి జి రాంజీ కింద నీటినిలువ కట్టడాలు, సోక్ పిట్లు, పర్కులేషన్ ట్యాంకులు మంజూరు చేయడం జరిగిందని, వాటన్నిటి పై సమీక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెలాఖరునాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను పూర్తి చేయాలని, ఈ విషయంలో నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లబ్ధిదారులను గుర్తించే కార్యక్రమం వేగవంతం చేసి పూర్తి చేయాలని చెప్పారు. గుడిసెల్లో నివసించే వారికి సంబంధించిన వివరాలు రెండు నియోజకవర్గాలకు సంబంధించి పూర్తిగా వచ్చాయని, తక్కిన నియోజకవర్గాల వివరాలు కూడా పంపించాలని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులను అన్ని స్థాయిలలో ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ప్రతి సోమవారం జిల్లా, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణి ఫిర్యాదులతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. చేయూత పెన్షన్లకు సంబంధించి పరిశీలన వివరాలను సమర్పించాలన్నారు. టి బి ముక్త్ భారత్ అభియాన్ కింద జిల్లాలో టీబిని నిర్మూలించడంలో భాగంగా తక్షణమే జిల్లా, మండల స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ ను ఆదేశించారు. టీబిని నివారించేందుకు తీసుకునే చర్యలపై ప్రతి మండలంలో

కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, జిల్లాలో ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు 1368 మంది టీబి వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరిగిందని, టీబిని పూర్తిగా తగ్గించడంలో భాగంగా తీసుకోబోయే చర్యలపై ముందుగా ప్రాథమిక స్థాయి సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి మండలంలో నలుగురు లేదా ఐదు మందితో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. పౌష్టికాహార లోపం కారణంగా టీబి వచ్చేందుకు అవకాశం ఉందని, అందువల్ల ప్రభుత్వం తరఫున టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. టీబి వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు జిల్లా, మండల స్థాయి కమిటీలు ప్రజల్లో అవగాహన కల్పించాలని ,టిబి నిర్మూలనలో భాగంగా ముందుగా టీబి వచ్చేందుకు అవకాశం ఉన్న వారిని గుర్తించి పరీక్షలు నిర్వహించడం, టీబి సోకిన వారికి నిరంతర చికిత్స చేయడం, చనిపోయే వారి శాతం తగ్గించడం, అలాగే టీబి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం చేయాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్, జిల్లా అధికారులు ఈ ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

## పోలీస్ గ్రీవెన్స్ లో బాధిత ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి

### బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు ఆదేశం

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 7 (వార్తా వేదిక సూర్య )
సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లాలో వివిద పోలీస్ స్టేషన్ పరిదిలో నుంచి వచ్చిన దాదాపు 38 మంది బాధితుల సమస్యలను, ఫిర్యాదులను సవివరంగా విని సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, మోసాలు, ఆస్తి సంబంధిత వివాదాలు తదితర అంశాలపై తమ ఫిర్యాదులను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించిన ఎస్పీ , సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి బాధితుల ఫిర్యాదుల విషయంలో ఎలాంటి జాప్యం చేయకుండా, వాస్తవాలను పూర్తిస్థాయిలో విచారించి అవసరమైన చోట కేసులు నమోదు చేయడం, దర్యాప్తు చేపట్టడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారంపై స్పష్టమైన సమాచారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలు తమ సమస్యలను పోలీస్ శాఖ దృష్టికి తీసుకువచ్చినప్పుడు వాటిని బాధ్యతాయుతంగా స్వీకరించి, బాధితులకు అండగా నిలవాలని జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 111
మంగళవారం
08 సెప్టెంబర్ 2026

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### బీజేపీ రాష్ట్ర నాయకులు పాలకూరి రవి గౌడ్

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 7 (వార్తా వేదిక సూర్య )

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలపై విద్యార్థులు, తల్లిదండ్రుల తరపున ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి సిద్ధమవుతున్న తనను నల్గొండ టూ టౌన్ పోలీసులు ముందస్తుగా ఇంటికి వచ్చి అరెస్టు చేయడాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు పాలకూరి రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలపై నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, అలాంటి హక్కును కాలరాస్తూ ఇంటి వద్దకే పోలీసులు వచ్చి ముందస్తు అరెస్టు చేయడం ప్రభుత్వ అసహనానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం పరిష్కరించాల్సింది పోయి, ఆ సమస్యను లేవనెత్తుతున్న వారిని అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలుగా ఉన్న రూ.12 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని పాలకూరి రవి గౌడ్ డిమాండ్ చేశారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి : డీవైఎఫ్ఐ

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 7 (వార్తా వేదిక సూర్య )

అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా చిట్యాలలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్, మండల ఉపాధ్యక్షులు గోలి సాయి కిరణ్ లను సోమవారం ఉదయం అక్రమంగా అరెస్టు చేయడాన్ని డీవైఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా డీవైఎఫఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏటా రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ శాఖలో 20,000 ఉద్యోగాలను భర్తీ చేయాల్సి ఉండగా కేవలం 7,437 ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేయడం వల్ల నిరుద్యోగులకు పెద్దగా ప్రయోజనం కలగడం లేదని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జీవో నంబర్ 97 ను రద్దు చేసి పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, ఉద్యోగాల భర్తీకి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని మల్లం మహేష్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని, ఇలాంటి చర్యలను వెంటనే నిలిపివేయాలని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు జరపాలి

### నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 7 (వార్తా వేదిక సూర్య )

కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై సోమవారం ఆరవ రోజు బీఆర్ఎస్ నల్గొండ ఇంచార్జ్ కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జెపి మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి తో కలిసి సుమారు 300 మంది కి పైగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.

ఏఎంసి మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి,రెగట్టే మల్లికార్జున రెడ్డి నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ మైనం శ్రీనివాస్, జమాల్ ఖాద్రి, నగర పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మారగోని గణేష్ బాణావత్ దీప్లా, గోపగోని స్వాతి రాజశేఖర్,దొడ్డి రమేష్, పెరిక యాదయ్య, పేర్ల అశోక్, రత్నగిరి శ్రీనివాస్, కుందూరి ప్రవీణ్ రెడ్డి, మాజీ ఎంపీపీ బొజ్జ వెంకన్న, రావుల శ్రీనివాసరెడ్డి, పల్లె రంజిత్, పిన్నపు రెడ్డి మధుసూదన్ రెడ్డి గంజి రాజేందర్,మాతంగి అమర్ పెరిక కరణ్ జయరాజ్, దండంపెల్లి సత్తయ్య, రాపోలు వెంకటేశ్వర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంత వసూళ్లపై విచారణకు డిమాండ్

సెప్టెంబర్ 07వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :

పెబ్బేరు సంత, తైబజార్, పశువుల సంతలో రుసుముల పేరుతో జరుగుతున్న వసూళ్లపై లెక్కలు తేల్చాలని పాలమూరు ప్రజా సమాచార సమితి అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. గత నెల 22వ తేదీ నాటి రశీదు నం. 30341, 14843 తమ వద్ద ఉన్నాయని, ఇవి మున్సిపాలిటీ పేరుతో జారీ అయ్యాయని తెలిపారు. వీటికి అధికారిక అనుమతి, టెండర్, బ్యాంక్ జమ వివరాలు బయటపెట్టాలని కోరారు.

## హామీల అమలుకు బీఆర్ఎస్

సెప్టెంబర్ 07వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1,000 రోజులు పూర్తయినా ఎన్నికల హామీలు అమలు కాలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. సోమవారం ర్యాలీగా వెళ్లి మండల ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్తోపాటు తులం బంగారం ఇవ్వాలని కోరారు. 18 ఏళ్ల నుంచి ప్రతి మహిళకు రూ.2,500, చదువుతున్న ప్రతి ఆడబిడ్డకు స్కూటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## నాగర్ కర్నూల్ ఎక్సైజ్ సీఐ గా శ్రీకాంత్ రెడ్డి

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 07( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ ఎక్సైజ్ సిఐ గా శ్రీకాంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో నాగర్కర్నూల్ ఎక్సైజ్ సిఐగా విధులు నిర్వహించిన కళ్యాణ్ హైదరాబాదులోని అల్వాల్ కు బదిలీ పై వెళ్లారు .శంషాబాద్ ఎస్సైగా విధులు నిర్వహించిన శ్రీకాంత్ రెడ్డి ప్రమోషన్ పై నాగర్ కర్నూల్ ఎక్సైజ్ సిఐ గా బాధ్యతలు స్వీకరించారు. ఎక్సైజ్ సిఐ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ రెడ్డి కి సిబ్బంది శాలువా పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ లైసెన్సులు లేని బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అక్రమంగా సారాయి తయారు చేస్తున్న వారిపై పీడి యాక్టులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు .

# ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత సమయంలోపు పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి




### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పి. సుదర్శన్‌రెడ్డి ఎస్ఐఆర్--2026 ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్



నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 7 (వార్తా వేదిక సూర్య )

ఎస్ఐఆర్--2026 ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డికి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల అధికారి పి. సుదర్శన్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్--2026 ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని జిల్లా కలెక్టర్ వివరిస్తూ

జిల్లాలో నోటీసులు జారీ చేసిన కేసుల తదనంతర ప్రక్రియ కొనసాగుతోందని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేస్తామని చెప్పారు. డాక్యుమెంటేషన్ పరిశీలన, విచారణ ప్రక్రియ కొనసాగుతోందని, డాక్యుమెంట్లు లేని కేసులకు అవసరమైన పత్రాలను త్వరగా సేకరించి ప్రక్రియ పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఫామ్--7, ఫామ్--8 లను సిద్ధంగా ఉంచుకోవాలని బీఎల్ఓలను ఆదేశించడమే కాకుండా ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియపై వివరించామని సీఈఓ కి తెలిపారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పి. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, ఏఈఆర్ఓలు నోటీసులు జారీచేసిన ఓటర్లు సమర్పించిన డాక్యుమెంట్లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత సమయంలోపు పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లారెవెన్యూ అధికారి దశరథ, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# “విద్యార్థుల విజయమే నా ప్రధాన లక్ష్యం



### డా. ఎ. వసంత

### విద్యా, పరిశోధనా, విస్తరణ కార్యక్రమాల్లో రసాయన శాస్త్ర అధ్యాపకురాలి విశేష సేవలు

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 7 (వార్తా వేదిక సూర్య )

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్ (ఆటోనమస్), నల్గొండలో రసాయన శాస్త్ర విభాగంలో సేవలందిస్తున్న డా. ఎ. వసంత విద్యా, పరిశోధన, విద్యార్థి మార్గదర్శకత్వం, కళాశాల అభివృద్ధి కార్యక్రమాల్లో విశేష కృషి చేస్తున్నందుకుగాను 2026 వ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయురాలు పురస్కారం కొరకు ఎంపికయ్యారు. విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలను మెరుగుపరచేందుకు వరంగల్ కె.డి.సి కళాశాల నిర్వహించిన రాష్ట్రస్థాయి సి.పి జి.ఈ.టి ఉచిత కోచింగ్ కార్యక్రమంలో కూడా పాల్గొని విద్యార్థులకు తన సేవలను అందిస్తున్నారు. అదేవిధంగా ఎన్ .జి కళాశాలలో ఎం.ఎస్.సి. ఆర్గానిక్ కెమిస్ట్రీ విద్యార్థులకు బోధిస్తూ, వారికి ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నారు. 2024 లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టా పొందిన డా. వసంత, ప్రొఫెసర్ హరి పద్మశ్రీ ఆధ్వర్యంలో నానో కాంపోజిట్స్ అంశంపై పరిశోధన చేశారు. సి.ఎస్.ఐ.ఆర్- యు.జి.సి జె.ఆర్.ఎఫ్ లో ఆల్ ఇండియా ర్యాంక్ 297 సాధించి తన విద్యా ప్రతిభను చాటుకున్నారు. రెండు భారతీయ పేటెంట్లు దాఖలు చేయడంతో పాటు, డిగ్రీ స్థాయిలో ఐదు పాఠ్యపుస్తకాలు, పోటీ పరీక్షల కోసం ఒక పుస్తకాన్ని రచించారు. రసాయన శాస్త్రాన్ని ప్రధాన అంశంగా తీసుకొని ప్రభుత్వ సిటీ కళాశాలలో ఒక అంతర్జాతీయ సెమినార్, ప్రభుత్వ మహిళా కళాశాలలో మరో అంతర్జాతీయ సెమినార్‌ను విజయవంతంగా నిర్వహించి, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు మరియు పరిశోధకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చారు. గత 15 సంవత్సరాల్లో 12 పరిశోధనా పత్రాలు ప్రచురించడంతో పాటు 25 సెమినార్ ప్రెజెంటేషన్లు ఇచ్చారు. ఒక పరిశోధనా ప్రచురణకు ఎడిటర్‌గా కూడా వ్యవహరించారు. మదిన్ ల్యాబ్స్‌తో కన్సల్టెన్సీ సేవలు అందిస్తూ, కళాశాల అకడమిక్ కౌన్సిల్ సభ్యురాలిగా, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా, ఎ డి సి కన్వీనర్‌గా వివిధ కమిటీల సభ్యురాలిగా బాధ్యతలు నిర్వహిస్తూ కళాశాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా డా. ఎ. వసంత కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. శ్రీనివాసరాజు, వివిధ విభాగాల అధ్యాపకులకు, బోధన,బోధనేతర సిబ్బందికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల అభివృద్ధికి, విద్యా కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణకు, తనకు అందించిన సహకారం, ప్రోత్సాహం, మార్గదర్శకత్వానికి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, తోబుట్టువులకు, స్నేహితులకు ధన్యవాదాలు తెలిపారు. “విద్యార్థుల విజయమే తన ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా విద్యా, పరిశోధనా, విద్యార్థి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని” డా. ఎ. వసంత పేర్కొన్నారు.

# పిల్లల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జడ్జి హిమ బిందు

### బాల్య వివాహాల నిర్మూలనకు భువన్ రిభు పోరాటం..అంతర్జాతీయ గుర్తింపు !

### నవంబర్ 27 న అంతర్జాతీయ బాల్య వివాహాల నిర్మూలన దినోత్సవం

### జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు భువన్ రిభుకు అశ్రిత సంస్థ, పలువురు వక్తల ప్రత్యేక ధన్యవాదాలు

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 7 (వార్తా వేదిక సూర్య )

అశ్రిత స్వచ్ఛంధ సంస్థ నల్లగొండ పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో “బాలల న్యాయమైన హక్కుల కోసం సాగిన ఉద్యమానికి ఐక్యరాజ్యసమితి గుర్తింపు, బాల్య వివావాహల నిర్మూలనలో ఉపాధ్యాయుల పాత్ర “ అనే అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో బాల్య వివాహాల నిర్మూలన కోసం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు భువన్ రిభు సాగించిన నిరంతర పోరాటానికి అంతర్జాతీయ గుర్తింపు లభించడం పట్ల వక్తలు హర్షం వ్యక్తం చేశారు. నవంబర్ 27 ను అంతర్జాతీయ బాల్య వివాహాల నిర్మూలన దినోత్సవంగా గుర్తించే దిశగా ఐక్యరాజ్యసమితి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించింది. పిల్లల న్యాయమైన హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన కోసం భువన్ రిభు నేతృత్వంలో సాగుతున్న ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించిందని పేర్కొన్నారు. ఈ ఉద్యమాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు చేసిన కృషికి భువన్ రిభు, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ కు అభినందనలు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జడ్జి హిమ బిందు పాల్గొని మాట్లాడుతూ.. బాల్య వివాహాలను కేవలం సామాజిక సమస్యగా కాకుండా బాలల హక్కుల ఉల్లంఘనగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు పిల్లల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామస్థాయి నుంచి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి బాలికకు విద్య, రక్షణ, సమాన అవకాశాలు అందేలా సమాజంలోని అన్ని వర్గాలు భాగస్వాములు కావాలని కోరారు. అశ్రిత డైరెక్టర్ ఎస్. నాగరాజు మాట్లాడుతూ .. బాల్య వివాహాల నిర్మూలనకు చట్టపరమైన చర్యలతో పాటు సామాజిక చైతన్యం అవసరమన్నారు. పాఠశాలలు, పంచాయతీలు, గ్రామాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ బాలికల విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అశ్రిత ఆధ్వర్యంలో జరగబోయే బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు తెలిపారు. భువన్ రిభు, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థకు అశ్రిత తరఫున ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తూ, బాలల న్యాయమైన హక్కుల కోసం సాగుతున్న ఉద్యమం మరింత బలోపేతం కావాలని, బాల్య వివాహాలు లేని సమాజ నిర్మాణం కోసం ఈ కృషి మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ పద్మ, సిడిపిఓ వేణు, రిసోర్స్ పర్సన్ డేవిడ్ కుమార్, అశ్రిత సంస్థ జిల్లా కో. ఆర్డినేటర్ శోభారాణి, డిసిపియు ఆఫీసర్ తేజ,ఏ.హెచ్.టి.యు విజయలక్ష్మి,, రూమన్న కౌసర్ న్యూట్రిషన్ రూమన్న కౌసర్,కృష్ణారెడ్డి, కళాశాల అధ్యాపకులు, సంస్థ కార్యకర్తలు విద్యార్థినిలు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్

## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాం

### జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సట్టు సైదులు, కె. సాయిరాం

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 7 (వార్తా వేదిక సూర్య )

పోలీస్ ల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తామని పోలీస్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సట్టు సైదులు,కె. సాయిరాం తెలిపారు. ఇటీవల జరిగిన పోలీస్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన సట్టు సైదులు సోమవారం నల్లగొండ ఎస్పీ కార్యాలయంలోని పోలీస్ సంక్షేమ సంఘం కార్యాలయంలో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కె. సాయిరాం తో పాటు కార్యవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సట్టు సైదులు, ప్రధాన కార్యదర్శి కె. సాయిరాం మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి ఎన్నికల్లో ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపించిన పోలీస్ అధికారులు, సిబ్బంది అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో తమకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించే సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. విధి నిర్వహణలో పోలీసులు ఎదుర్కొనే ఒత్తిడి, పని భారం, కుటుంబపరమైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ఇప్పటికే అమలులో ఉన్న కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా కొనసాగించడంతో పాటు, అవసరమైన చోట నూతన సంక్షేమ కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ప్రతి పోలీసు ఉద్యోగికి సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉండే పోలీసులకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.

పోలీసు సిబ్బందికి అవసరమైన వైద్య సదుపాయాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, వైద్య పరీక్షలు వంటి అంశాలపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. పోలీసుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే వారు ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని తెలిపారు.పోలీస్ సిబ్బంది తమ సమస్యలను సంక్షేమ సంఘం దృష్టికి తీసుకువస్తే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కమిటీ ప్రతినిధులు తెలిపారు. పోలీసుల హక్కులు, సంక్షేమం, కుటుంబ అవసరాలకు సంబంధించిన అంశాలపై సమన్వయంతో పనిచేస్తామని అన్నారు.ఎన్నికల్లో తమకు లభించిన భారీ మద్దతు తమపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. పదవిని వ్యక్తిగత గౌరవంగా కాకుండా పోలీస్ సిబ్బందికి సేవ చేసే అవకాశంగా భావిస్తున్నామని తెలిపారు. పోలీస్ సంక్షేమ సంఘం కార్యకలాపాలను మరింత బలోపేతం చేసేందుకు అధికారులు, సిబ్బంది అందరి సహకారం అవసరమని వారు కోరారు. సంఘం తరఫున చేపట్టే ప్రతి కార్యక్రమంలో పారదర్శకత, సమన్వయం, సభ్యుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పోలీస్ సంక్షేమ సంఘం ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడు సట్టు సైదులు, ప్రధాన కార్యదర్శి కె. సాయిరాంకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే. కరుణాకర్, ఈ. రవి, జాయింట్ సెక్రటరీ బాలకృష్ణ, కోశాధికారి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ వినోద్ బాబు, కార్యవర్గ సభ్యులు రమేష్, సుధాకర్, భాస్కర్, నాగజ్యోతి, శ్రీహరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బడ్జెట్‌పై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ జరపాలి

### లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ రమావత్

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 7 (వార్తా వేదిక సూర్య )



తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గిరిజనుల కోసం కేటాయించిన బడ్జెట్‌పై ప్రత్యేక చర్చ చేపట్టాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ రమావత్ డిమాండ్ చేశారు.

గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటిస్తున్నప్పటికీ, ఆ నిధుల్లో వాస్తవంగా ఎంత విడుదల చేశారు ? ఎంత ఖర్చు చేశారు ? ఏయే పథకాలకు ఎంత నిధులు వినియోగించారు ? ఎన్ని పథకాలు క్షేత్రస్థాయిలో అమలయ్యాయి ? ఎంతమంది గిరిజన కుటుంబాలకు లబ్ధి చేకూరింది ? అనే అంశాలపై ప్రజలకు పూర్తి సమాచారం అందాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

**ప్రతి రూపాయికి లెక్క చెప్పాలి**

గిరిజనుల కోసం కేటాయించిన నిధులపై ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా పూర్తి లెక్కలు వెల్లడించాలని సక్రు నాయక్ రమావత్ కోరారు. బడ్జెట్ కేటాయింపు నుంచి నిధుల విడుదల వరకు, నిధుల విడుదల నుంచి ఖర్చు వరకు, పథకాల అమలు నుంచి లబ్ధిదారుల వరకు పూర్తి వివరాలను బహిర్గతం చేయాలి అని అన్నారు.

ముఖ్యంగా గిరిజన సంక్షేమానికి మొత్తం ఎంత బడ్జెట్ కేటాయించారు ?, ఇప్పటివరకు ఎంత నిధులు విడుదల చేశారు ?, ఎంత మొత్తం ఖర్చు చేశారు ?, ఎన్ని పథకాలు అమలు చేశారు ?, ప్రతి పథకానికి ఎంత నిధులు ఖర్చు చేశారు ?, ఎంతమంది గిరిజనులు లబ్ధి పొందారు ?, జిల్లాల వారీగా ఎంత నిధులు ఖర్చు చేశారు ?, ఇంకా ఎంత నిధులు ఖర్చు చేయకుండా మిగిలి ఉన్నాయి ?, అమలు కాని పథకాలు ఎన్ని ఉన్నాయి ? అనే అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

శ్వేతపత్రం విడుదల చేయాలి

గిరిజన బడ్జెట్‌పై జిల్లాల వారీగా పూర్తి శ్వేతపత్రం విడుదల చేయాలని సక్రు నాయక్ రమావత్ కోరారు.

విద్య, వైద్యం, హాస్టళ్లు, గురుకులాలు, ఉపాధి, వ్యవసాయం, భూముల అభివృద్ధి, గిరిజన మహిళలు, యువత, గృహ నిర్మాణం, రోడ్లు, తాగునీరు, మౌలిక వసతులు తదితర రంగాల్లో అమలు చేస్తున్న పథకాలపై పూర్తి వివరాలను ప్రజల ముందుంచాలని అన్నారు.

“పథకాలు ప్రకటించడం కాదు.. గిరిజనుల జీవితాల్లో మార్పు రావాలి”

“గిరిజనుల కోసం ఎన్ని పథకాలు ప్రకటించామన్నది ముఖ్యం కాదు. ఆ పథకాల ప్రయోజనం వాస్తవంగా ఎంతమంది గిరిజనులకు చేరిందనేదే ముఖ్యం. కేటాయించిన నిధులు గిరిజనుల అభివృద్ధికి పూర్తిగా వినియోగించబడుతున్నాయా లేదా అనేది ప్రజలకు తెలియాలి. గిరిజనుల కోసం కేటాయించిన ప్రతి రూపాయికి లెక్క చెప్పాలి. నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత ఉండాలి. అందుకే ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో గిరిజన బడ్జెట్‌పై ప్రత్యేక చర్చ నిర్వహించి, ప్రభుత్వం సమగ్ర వివరాలను సభ ముందు ఉంచాలి”

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 111 || మంగళవారం || సెప్టెంబర్, 8, 2026



# యాదాద్రి భువనగిరి

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి



**మోత్కూరు, సెప్టెంబర్ 07 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలంలోని వలిగొండ - తొర్రూర్ ప్రధాన రహదారిపై ప్రమాద సూచికలు లేకపోవడం వేగ నియంత్రణలో రోడ్డు రవాణా అధికారుల నిర్లక్ష్యంతో రోజుకు రెండు మూడు వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర , ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గౌరెల్లి - కొత్తగుడెం ప్రదాన రహదారిలో భాగంగా వలిగొండ - తొర్రూర్ వరకు ప్రధానంగా పాలడుగు, దత్తప్పగూడెం, అనాజీపురం గ్రామాల మధ్యనుండి ప్రధాన రహదారి ఉండటంతో ప్రతిరోజు వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ నియంత్రణలో అధికారుల పర్యవేక్షణ, ప్రమాద సూచికలు లేకపోవడంతో, అతివేగంగా వస్తున్న వాహనాలు సర్వీస్ రోడ్ పక్కన ఉన్న రక్షణ గ్రిల్స్ ను కూడా డీ కొట్టడంతో ధ్వంసం అయ్యాయని తెలిపారు.రోడ్డుకు పక్కనే ప్రభుత్వ పాఠశాల ఉ ండటం, రోడ్డు దాటే క్రమంలో ఒక్క పాలడుగు గ్రామంలోనే ఇప్పటికే దాదాపు నలుగురు ప్రాణాలు కోల్పోయారని అనేక మంది గాయపడ్డారని, ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఆర్ .అండ్. బి అధికారులతో పాటు ప్రభుత్వం వెంటనే స్పందించి అనాజీపురం గ్రామం వద్ద అండర్ వే నిర్మించడంతో పాటు అన్ని గ్రామాలలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు.

## ఆరు గ్యారంటీల అమలుపై ఆర్డిఓకు బిఆర్ఎస్ నాయకులు వినతి



**చౌటుప్పల్ సెప్టెంబర్ 7 వార్త వేదిక సూర్య.** 420 హామీలు 6 గ్యారంటీల కాంగ్రెస్ పాలనపై సోమవారం చౌటుప్పల్ ఆర్డిఓ కు వినతి పత్రం కేటీఆర్ ఆదేశాల మేరకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1000 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను 6 గ్యారంటీల అమలు చేయకుండా నయవంచనకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రజలకు మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ దగా, అవినీతి, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం ఈ పోరాటంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజామెత్తారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్కాటి నిరంజన్ గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, భార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాండూరి పరమేష్, మున్సిపల్ ఫ్లార్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్, కౌన్సిలర్స్ గడ్డం ఇందిరా రాజారత్నం , ఉదరి యాదయ్య, మాజీ గ్రంథాలయం అధ్యక్షుడు ఉడుగు మల్లేష్ గౌడ్, మండలం మరియు మున్సిపాలిటి నాయకులు డిల్లీ మాధవరెడ్డి సర్పంచుల పోరం అధ్యక్షుడు సూర్వి మల్లేష్ గౌడ్ నాయకుడు అత్తార్ పాషా,చెవగొని మహేష్ గౌడ్, ఎండి. మున్నా, మెట్టు మహేశ్వర్ రెడ్డి, బొమ్మగోని మల్లేష్ గౌడ్, ఎండి. ముషీర్ భాయ్,సంగిశెట్టి శివ,రఘు, ఎండి. అబ్బాస్,ఇమ్మడి ఈశ్వర్ గుప్తా, ఎండి. అత్తు, తదితరులు పాల్గొన్నారు.

## నిజం సర్కార్న్ తరిమికొట్టిన విప్లవ యోధులు రవి నారాయణ రెడ్డి

- పగిళ్ల మోహన్ రెడ్డి




**చౌటుప్పల్ సెప్టెంబర్ 7 వార్త వేదిక సూర్య.** తెలంగాణ సాయుధ పోరాటంలో, భారత స్వతంత్ర ఉద్యమంలో విప్లవ యోధులు రావినారాయణరెడ్డి చేసిన పోరాటం మరువ లేనిది అని సిపిఐ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం రావినారాయణరెడ్డి వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ నైజాం నిరంకుశ పాలనలో నలిగి పోతున్న తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్రమహాసభ ను స్థాపించి సబ్బండ వర్గాల ప్రజల్ని ఏకం చేసి నిజాం తరిమికొట్టి, లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర రావినారాయణరెడ్డిదని. 1952 జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో నెహ్రూ కంటే అత్యధిక ఓట్ల మెజార్టీ రావడంతో పార్లమెంట్ భవనాన్ని రావినారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఎంపీ గా, సాయుధ పోరాట యోధుడిగా ఆయన పోరాటాన్ని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా తీసుకుంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి ఉడుత రామలింగం, కొండూరు వెంకటేష్, బద్దుల సుధాకర్, రొండి నరసింహ, దాసరి కృష్ణ, ఉబ్బు దర్శన్, దాసరి యాదయ్య, గుండబోయిన భాస్కర్, దాసరి మనోహర్ పాల్గొన్నారు.

# ఎన్నిక ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ డిమాండ్



**మోత్కూరు, సెప్టెంబర్ 07 ( వార్త వేదిక సూర్య):** గత 2023 ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల ప్రజాపాలనలో ప్రజా సంక్షేమానికి విస్మరించాలని నిరసిస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం మోత్కూరులో బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ నుండి అంబేద్కర్ చౌరస్తా, పాత బస్టాండ్, శ్రీకాంతచారి చౌరస్తా మీదుగా ఎంపీడీవో కార్యాలయం వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మండల నోడల్ అధికారి బాలాజీ నాయక్ కు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ షాధీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకానికి లక్షా 16 వేల లతో పాటు తులం బంగారం,18 ఏళ్లు నిండిన కళాశాల అమ్మాయిలకు స్కూటీ, మహిళలకు 2500, వృద్ధులకు, 2000 పెన్షన్ ను 4000 వికలాంగులకు 4000 పెన్షన్ ను 6000 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. ఎన్. డి. వో ప్రభావం వల్ల రైతాంగానికి సాగునీరు అందటం లేదని, రాష్ట్రంలో ఉన్న అన్ని సాగు నీటి ప్రాజెక్టుల ద్వారా నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, బి.ఆర్. ఎస్ మోత్కూరు, అడ్డగూడూరు మండల అధ్యక్షులు పొన్నె బోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు జంగశ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు తీపిరెడ్డి మేఘారెడ్డి , కొనతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్ర నాథ్ మండల నాయకులు దబ్బేటి శైలజ, జిట్ట సాయికుమార్, బుషిపాక గణేష్, కొండ సోంమల్లు,చౌగాని సత్యం గౌడ్, పొన్నాల వెంకటేశ్వర్లు, పూజారి సైదులు,, మర్రి అనిల్ కుమార్ బిక్షం ,తదితరులు పాల్గొన్నారు.

## 10న ఉద్యోగుల హక్కుల సాధన సభను విజయవంతం చేయాలి

**మోత్కూరు, సెప్టెంబర్ 07 ( వార్త వేదిక సూర్య):** ఉద్యోగులు, ఉ పాధ్యాయులు, పెన్షనర్ల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీజీ ఈ జెఎసి జిల్లా సెక్రటరీ జనరల్ ధరణికోట భగత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తమ సమస్యల డిమాండ్ల సాధనకై ఈ నెల 10న హైదరాబాద్ ఇందిరా పార్క్ లో నిర్వహించే మహాధర్నా వాల్ పోస్టర్లను స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ఉద్యోగ ఉ పాధ్యాయ పెన్షనర్లు సంయుక్తంగా కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడేళ్లుగా పెండింగ్ లో బిల్లులను దశలవారీగా చెల్లించడంతోపాటు ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. అదేవిధంగా ఏళ్ల తరబడి ప్రభుత్వ ఉ ద్యోగ సేవలలో ఉన్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పెన్షనర్ల సమస్యలను మానవత దృక్పథంతో పరిశీలించి ఆ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఉద్యోగులు హక్కుల సాధనకు శాంతియుత మార్గంలో జరుగుతున్న పోరాటానికి ప్రభుత్వం స్పందించకపోతే మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.10న జరిగే ఉద్యోగులు, ఉ పాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, కార్మికులు పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని విద్యావంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిజి జెఎసి జిల్లా కో చైర్మన్ జామ సాల రాజు,, ఖదీర్ పెండ్యాల శ్రీనివాస్ పి ఆర్ టి యు మండల అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు దర్శనం వెంకన్న, టప్రా జిల్లా అధ్యక్షులు గనగాని శశికాంత్ గౌడ్, మినీ స్టేరియల్ అసోసియేషన్ అధ్యక్షులు పోలా గురునాథ్, టి పి ఎస్ డి ఎఫ్ అసోసియేషన్ అధ్యక్షులు చింత కింది రామకృష్ణ, పవన్, తహశీల్దార్ పి జ్యోతి, ఎంపీడీవో బాలాజీ, మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య, ఎంపీ ఓ ఎండి రఫూల్ అలీ , ఎంఈఓ తంగళ్ళపల్లి సత్యనారాయణ, వివిధ ఉద్యోగుల సంఘం నాయకులు కాసోజు రవీంద్ర చారి, ఏ నిరంజన్, జె సుమన్ కే సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రావి నారాయణరెడ్డి సేవలు చిరస్మరణీయం



**మోత్కూరు, సెప్టెంబర్ 07 ( వార్త వేదిక సూర్య):** పేద ప్రజల కోసం నిరంతర కృషి చేసిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ పార్లమెంట్ సభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రావి నారాయణరెడ్డి సేవలు చిరాస్మరణీయమని సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ అన్నారు. సోమవారం రావి నారాయణరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో జన్మించిన నారాయణరెడ్డి కమ్యూనిస్టు పార్టీలలో చేరి పేదల పక్షన అనేక పోరాటాలు నిర్వహించారని ఆయన సేవలను గుర్తు చేశారు. తనకు ఉ న్నటువంటి. వేల ఎకరాల భూమి పేదలకు పంచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పులకరపు మల్లేష్, గీత పని వారాల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, మండల అధ్యక్షులు బత్తిని శ్రీను, ప్రజానాట్యమండలి మండల అధ్యక్షులు గొలుసుల యాదగిరి, బీసీ హక్కుల సాధన సమితి మండల కార్యదర్శి పెండెం వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు బొడ్డుపల్లి వెంకన్న తాడూరి లక్ష్మీ నర్సయ్య, పెయింటర్ రాజు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీ

- ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు.
- చౌళ్లరామారంలో విషాదఛాయలు .



**మోత్కూరు/ అడ్డగూడూరు సెప్టెంబర్ 07 (వార్త వేదిక సూర్య)** రోడ్డు పక్కన ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొన్న ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా,మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం కంచనపల్లి స్టేజీ సమీపంలో జాతీయ ప్రధాన రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం..అడ్డ గూడూరు మండలంలోని చౌళ్ల రామారం గ్రామానికి చెందిన ఊర సోమన్న, (30) సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం అనంతారం గ్రామానికి చెందిన పేస్తం జంపన్న (30 )ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ రోడ్డు పక్కన ఆపి ఉన్న సమయంలో యాదగిరిగుట్ట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (టీఎస్ 30 టి 7200) వెనుక నుంచి బైక్‌ను(టీజీ 29 బి1615) బలంగా ఢీకొట్టింది. బస్సు డ్రైవర్ ఫోన్‌లో మాట్లాడుతున్న సమయంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న బైక్‌ను గమనించకపోవడంతోనే ప్రమాదం జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.బస్సు ఢీకొనడంతో బైక్‌పై ఉన్న ఇద్దరిలో ఊర సోమన్న తీవ్రంగా గాయపడి సంఘటన స్థలంలోనే మృతి చెందారు. పేస్తం జంపన్నకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న అడ్డగూడూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. ఆత్మకూరు( ఏం) మండలం రాఘవాపురం గ్రామంలో జరుగుతున్న దశదినకర్మ కార్యక్రమానికి హాజరై తిరిగి స్వగ్రామానికి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు కుటుంబ సభ్యులు ,స్థానికులు తెలిపారు. మృతుడు సోమన్న, గాయపడిన జంపన్న దగ్గరి బంధువులు కావడంతో ఈ ఘటన ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మృతుల ఇద్దరికీ భార్యలకు చిన్నపిల్లలు ఉండటంతో ఆ కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. ఊర సోమన్న అకాలమృతి చెందడంతో చౌళ్ళ రామారం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నిరుపేదలకు పొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**మోత్కూరు, సెప్టెంబర్ 07 (వార్త వేదిక సూర్య):** నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని డిసిసి మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి అన్నారు. సోమవారం మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన కూసంపల్లి శోభారాణి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అవార్డు కౌన్సిలర్ కురిమిళ్ళ ప్రమీల రాములు నూతన గృహప్రవేశం చేసిన శోభారాణి కి నూతన వస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డ్ కౌన్సిలర్లు కారు పోతుల వెంకన్న గౌడ్, బీసు శ్రీకాంత్, మెంట రమణ నగేష్ ఎన్ ఎస్ యు ఐ నిమ్మల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రసనపల్లి సందీప్, ఉపాధ్యక్షులు అవిశెట్టి కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు అవిశెట్టి మధు , స్థానికులు కారు పోతుల శ్రీనివాస్, బీసు రాహుల్ , శివాజీ ,అన్నపురెడ్డి భాను, గుంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు,

## విద్యారంగ సేవలకు జయప్రకాశ్‌కు శిక్షా రత్న అవార్డుబిబి2026 ప్రధానం




**మోత్కూరు, సెప్టెంబర్ 07:( వార్త వేదిక సూర్య ):** విద్యారంగంలో విశిష్ట సేవలందిస్తున్న నారాయణ విద్యాసంస్థల ఆంగ్ల అధ్యాపకులు యాదాద్రి జిల్లా మోత్కూరు చెందిన సూరోజు జయప్రకాష్ కు ప్రతిష్టాత్మక "శిక్షా రత్న అవార్డు--2026" లభించింది..ఈ నెల 6 హైదరాబాద్‌లోని కన్హా శాంతి వనం హరి యూనివర్సిటీలో నిర్వహిం చిన శిక్షా రత్న అవార్డ్స్--2026 కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. విద్యను బలోపేతం చేయడం, విద్యార్థులను ప్రేరేపించడం, మెరుగైన భవిష్యత్ ను నిర్మించడంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలు, అంకితభావం, ఆదర్శప్రాయమైన కృషిని గుర్తించి ఎక్స్ లెన్స్ ఇన్ అకాడమిక్ లీడర్ షిప్ విభాగంలో ఈ గౌరవాన్ని ప్రదానం చేశారు. నారాయణ విద్యాసంస్థల్లో ఆంగ్ల అధ్యాపకులుగా పని చేస్తూ, ఏ ఐ.ఆధారిత మూల్యాంకన సాంకేతి కతపై పరిశోధన,అభివృద్ధి, ఆధునిక బోధనా పద్ధతుల ప్రోత్సాహం, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, ఉపాధ్యాయుల నైపుణ్యాభివృద్ధి వంటి అంశాల్లో జయప్రకాశ్ చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా అవార్డు అందుకున్న జయప్రకాశ్ సోమవారం మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ "నా సేవలను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక గౌరవాన్ని అందించిన శిక్షా రత్న అవార్డ్స్ నిర్వా హకులకు కృతజ్ఞతలు. తెలిపారు. ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచిందని ఈ గుర్తింపు ఇచ్చిన స్ఫూర్తితో విద్యారంగంలో మరింత అంకితభావంతో పనిచేస్తానని" తెలిపారు. ఈ అవార్డు లభించడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యా యులు, హర్షం వ్యక్తం చేసి జయప్రకాశ్‌ను అభిన ందిం చారు. ఈ యూనివర్సిటీ టైటిల్ స్పాన్సర్ గా వ్యవ హరించిన సూపర్ ఆల్ ఫ్యూచర్ స్కిల్స్ ఫౌండేషన్ వ్యవస్థాప కులు నిఖిల్ గూండా, గౌరవ అతిథిగా హరి యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ డాక్టర్ మల్లిరెడ్డి నర్సిరెడ్డి, స్టడీ 9 మీడియా వ్యవ స్థాపకులు భూపల్లి మహేష్ పాల్గొన్నారని జయప్రకాష్ తెలి పారు. జయప్రకాష్ కు అవార్డు ఎంపిక పట్ల హర్షం. విద్యారంగంలో విశిష్ట సేవ లకు అందిం చిన హరి యూనివర్సిటీ ఆధ్వర్య ంలో నిర్వహించిన శిక్షారత్న అవార్డు 2026 కు జయప్రకాష్ ఎంపికై అవార్డు అందుకోవడం పట్ల భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బి చంద్రశేఖర్, అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్ గుప్తా, పట్టణ అధ్యక్షులు చాలా మంజులా రెడ్డి, మండల నాయకులు చేకూరి మల్లేశం, సజ్జనం మనోహర్, బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్,జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, బయ్యనిరాజు పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి డయాగ్నస్టిక్ ల్యాబ్ ప్రారంభోత్సవం



**చౌటుప్పల్ సెప్టెంబర్ 7 వార్త వేదిక సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీ చిన్న కొండూరు రోడ్లో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి డయాగ్నస్టిక్ ల్యాబ్ ను సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ పావని రమేష్ గౌడ్ చేతులమీదుగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దిశలో చౌటుప్పల్ అత్యంత ఆధునికమైన పరికరాలతో డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభించి ప్రజలకు ఆధునికమైన సేవలు అందుబాటులో తేవడం ఎంతో సంతోషిదాయకమన్నారు అలాగే ఈ డయాగ్నొస్టిక్ సెంటర్ యాజమాన్యాలైన డాక్టర్ సామ వర్షిని రెడ్డిని మరియు నవీన్ రెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోషిక వినయ్, బద్దు మోహన్ రెడ్డి, బొడ్డు ఉపేంద్ర, శ్రీధర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు










Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**